


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 222 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : నరసరావుపేట శుక్రవారం 17 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :222 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NARASARAO PETA FRI 17 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఏపీలో ఇంటింటి గణన ప్రారంభం...

### స్వయంగా తన వివరాలు నమోదు చేసుకున్న సీఎం చంద్రబాబు

- ఏపీలో ఇంటింటి గణన, గృహాల జాబితా సేకరణ ప్రారంభం
- స్వీయ నమోదు ప్రక్రియను ఆరంభించిన సీఎం చంద్రబాబు
- ఆన్‌లైన్‌లో తన వివరాలను స్వయంగా నమోదు చేసుకున్న ముఖ్యమంత్రి
- మొత్తం 33 ప్రశ్నలతో కూడిన సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ
- ఈ నెల 30వ తేదీ వరకు ప్రజలు వివరాలు నమోదు చేసుకునే అవకాశం

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో గురువారం ప్రారంభమైన స్వీయ జనగణన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. హౌస్ లిస్టింగ్–హౌస్ సెన్సెస్ ప్రక్రియలో భాగంగా, తొలి వ్యక్తిగా తన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

మిగతా 2లో



## గృహిణులకు రూ.2,500, నిరుద్యోగులకు రూ.4,000...

### భారీ హామీలతో 'టీవీకే' మానిఫెస్టో ఆవిష్కరించిన విజయ్

- 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం టీవీకే మేనిఫెస్టో విడుదల
- గృహిణులకు నెలకు రూ.2,500, నిరుద్యోగ భృతిగా రూ.4,000 హామీ
- ఏడాదికి 6 గ్యాస్ సిలిండర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- పాలన, విద్యలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం
- తమిళనాడును డ్రగ్ ఫ్రీ రాష్ట్రంగా మార్చడమే లక్ష్యం

మిగతా 2లో





## లోక్‌సభలో.. గరం గరం!


### మూడు కీలక బిల్లులు ప్రవేశపెట్టిన కేంద్రం

- మహిళా రిజర్వేషన్లు, రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్ బిల్లు
- మెజార్టీ సభ్యుల మద్దతుతో చర్చకు ఆమోదం
- సుమారు 15 నుంచి 18 గంటల పాటు చర్చ సాగే అవకాశం
- దీనిపై నేడు సాయంత్రం 4 గంటలకు ఓటింగ్
- మహిళా బిల్లును వ్యతిరేకించిన అసదుద్దీన్ ఒవైసీ
- బిల్లు ఆమోదానికి తొందరెందుకన్న అఖిలేష్ యాదవ్
- ఇప్పటికే తమ అభిప్రాయం చెప్పామన్న సోనియా గాంధీ
- ఎప్పుడో ఆమోదం పొందిన బిల్లుపై మళ్లీ చర్చా.. ప్రధాని మోదీని నిలదీసిన ఎంపీ కేసీ వేణుగోపాల్
- ఘాటుగా కౌంటర్ ఇచ్చిన హోమ్ మంత్రి అమిత్ షా

పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు కీలక బిల్లులపై చర్చించేందుకు లోక్సభ లాంఛనంగా ఆమోదం తెలి పింది. మహిళా రిజర్వేషన్లు, నియోజక వర్గాల పునర్విభజన తదితర అంశా లతో కూడిన ఈ బిల్లులపై సభలో సభ్యులు సుదీర్ఘంగా చర్చలు జరపను న్నారు.కేంద్రం ప్రతిష్టాత్మకంగా తీసు కువచ్చిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, డీలిమిటేషన్ బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లులకు ఈ చర్చల జాబితాలో చోటు దక్కింది. ఈ బిల్లులపై విపక్ష, అధికార పక్ష సభ్యుల వాడివేడి చర్చల అనంతరం (శు క్రవారం) సాయంత్రం సరిగ్గా 4 గంటలకు మూడు బిల్లులపైన ఓటింగ్ నిర్వహి చనున్నట్లు స్పీకర్ ఓం బిర్లా అధికారి కంగా ప్రకటించారు.

పెన్ పవర్ డెస్క్:కేంద్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై (నారీ శక్తి వందన్ అధినియం) పార్లమెంటులో వాడివేడి చర్చ జరిగింది. ఈ బిల్లులో ఓబీసీ, ముస్లిం మహిళలకు ప్రత్యేక కోటా కల్పించాలన్న డిమాండ్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్ మధ్య తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. ఈ చర్చలో అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ.. మహిళలకు కేటాయించిన 33శాతం రిజర్వేషన్లలో వెనుకబడిన వర్గాలు (ఓబీసీ), ముస్లిం మహిళలకు ప్రత్యేకంగా ఉప-కోటా కేటాయించాలని డిమాండ్ చేశారు. అప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అఖిలేశ్ డిమాండ్‌పై అమిత్ షా తీవ్రంగా స్పందించారు. భారత రాజ్యాంగం ప్రకారం మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం అసాధ్యమని స్పష్టం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే విపక్షాలు ఇలాంటి డిమాండ్లు చేస్తున్నాయని విమర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తికి ఇది పూర్తిగా విరుద్ధమని ప్రభుత్వం తరఫున

మిగతా 2లో



## తెలంగాణలో టాప్ 3 కులాలు ఇవే...

### నివేదిక విడుదల చేసిన ప్రభుత్వం

- తెలంగాణ కుల సర్వే అధికారిక గణంకాలను విడుదల చేసిన ప్రభుత్వం
- రాష్ట్రంలో 56.36 శాతంతో బీసీలదే అగ్రస్థానం అని వెల్లడి
- జనాభా పరంగా మాదిగ, షేక్ ముస్లిం, ముదిరాజ్ తొలి మూడు స్థానాల్లో
- ఓసీల్లో రెడ్డి, ఎస్టీల్లో లంబాడీల జనాభా అత్యధికం
- దాదాపు 4 శాతం మంది ప్రజలు తమకు కులం లేదని వెల్లడించిన వైనం

మిగతా 2లో



## అనిల్ అంబానీకి సుప్రీంకోర్టులో చుక్కెదురు

- రిలయన్స్ కమ్యూనికేషన్స్ రుణ ఖాతాలను మోసపూరిత ఖాతాలుగా ప్రకటించిన బ్యాంకులు
- మోసపూరిత ఖాతాల విషయంలో చర్యలకు అనుమతించిన బాంబే హైకోర్టు
- సుప్రీంకోర్టులో సవాల్ చేసిన అనిల్ అంబానీ

పెన్ పవర్ డెస్క్: రిలయన్స్ కమ్యూనికేషన్స్ గ్రూప్ కంపెనీల రుణ ఖాతాలను మోసపూరితమైనవిగా పేర్కొనడాన్ని సవాల్ చేస్తూ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.

మిగతా 2లో

## ఏపీలో భగ్గుమన్న సూరీడు.. నంద్యాలలో 45.1 డిగ్రీలు.. నేడు మరింత తీవ్రత!

- ఏపీలో రికార్డు స్థాయికి ఉష్ణోగ్రతలు
- నంద్యాల జిల్లాలో 45.1 డిగ్రీలకు చేరిన గరిష్ఠ ఉష్ణోగ్రత
- పలు జిల్లాల్లో 44 డిగ్రీలు దాటే అవకాశం ఉందని అంచనా
- రాష్ట్రంలోని 85 మండలాల్లో వడగాలులు వీస్తాయని హెచ్చరిక
- ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించిన విపత్తుల నిర్వహణ సంస్థ

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు మండిపోతున్నాయి. గురువారం నాడు రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నంద్యాల జిల్లా సంజామలలో అత్యధికంగా 45.1 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదవగా, కడప జిల్లా ఒంటిమిట్టలో 44.9 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. రాష్ట్రంలో

మిగతా 2లో






## నారీ శక్తి చట్టం చరిత్రాత్మకం

- మహిళా రిజర్వేషన్ బిల్లు చరిత్రాత్మక ముందడుగు అని కొనియాడిన పవన్
- మహిళా సాధికారతకు జనసేన పార్టీ కట్టుబడి ఉందని స్పష్టీకరణ
- వివిధ రంగాల్లో రాణిస్తున్న భారత మహిళల విజయాలను ప్రస్తావించిన పవన్
- నారీశక్తి అనేది నినాదం కాదని, మన నాగరికతకు బలమని వ్యాఖ్య
- రాజ్యాంగ రూపకల్పనలో మహిళల పాత్రను గుర్తు చేసుకున్న జనసేనాని

మిగతా 2లో

## జగన్ బతుకే ఒక అరాచకం

### మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్

- ఐదేళ్లు జువ్వలదిన్నె హార్బర్‌ను అడ్డుకున్నది జగనే అని ఆరోపణ
- మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీశారని ఘాటు వ్యాఖ్యలు
- దేశ రక్షణ సంస్థను వ్యతిరేకించడం జగన్ దుర్మార్గపు ఆలోచన అని ఘాటు విమర్శలు
- గొడ్డలి రాజకీయమే జగన్ విధానమని తీవ్ర స్థాయిలో ధ్వజం

మిగతా 2లో





## ప్రభుత్వ పాఠశాలల పనులు ఇకపై ఎస్ఎంసీలకే...

- పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష
- అన్ని ప్రభుత్వ స్కూళ్లను 3 స్టార్‌కు చేర్చాలని ఆదేశం
- ప్రవేశాల పెంపునకు డోర్ టు డోర్ క్యాంపెయిన్‌కు పిలుపు
- ప్రభుత్వ కాలేజీల్లో టాపర్లకు విస్తృత ప్రచారం కల్పించాలని సూచన

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చే దిశగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కీలక ఆదేశాలు జారీ చేశారు.

మిగతా 2లో



## మహిళా బిల్లుతో దేశ రాజకీయాల దిశ, దశ మారతాయి

- లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం
- బిల్లుపై మూజువాణి ఓటింగ్‌ను వ్యతిరేకించి డివిజన్‌కు పట్టుబట్టిన విపక్షాలు
- ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 251, వ్యతిరేకంగా 185 ఓట్లు
- బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దని పార్టీలకు ప్రధాని విజ్ఞప్తి

మిగతా 2లో



## రేవంత్ రెడ్డి వాదన విని తెలంగాణ ప్రజలు నవ్వుతున్నారు

- డీలిమిటేషన్‌కు జీఎస్‌డీపీని ముడిపెట్టడం మూర్ఖత్వమన్న తేజస్వీ సూర్య
- నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని హామీ
- ఏపీ, తెలంగాణలను కాంగ్రెస్ విభజించిన తీరు బ్రిటీష్ కంటే దారుణంగా ఉందని వ్యాఖ్య
- కాంగ్రెస్ చేసిన విభజన కారణంగా ఏపీ, తెలంగాణ మధ్య నేటికీ ఘర్షణ వాతావరణం ఉందన్న ఎంపీ

మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

## అనిల్ అంబానీకి సుప్రీంకోర్టులో చుక్కెదురు

- మొదటి పేజి తరువాయి

రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు చెందిన మోసపూరిత ఖాతాల విషయంలో చర్యలకు బాంబే హైకోర్టు అనుమతించడాన్ని ఆయన సవాల్ చేయగా, సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తన నిర్ణయాన్ని ప్రకటించింది. అయితే బ్యాంకులిచ్చిన షోకాజ్ నోటీసులపై హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ వద్ద తన వాదనలు వినిపించుకోవడానికి అనిల్ అంబానీకి అనుమతిచ్చింది. ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని హైకోర్టుకు సూచించింది. బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, ఐడీబీఐ బ్యాంకులు రిలయన్స్ ఇండస్ట్రీస్ ఖాతాలను మోసపూరితమైనవిగా ప్రకటించాయి. బ్యాంకులు చేసిన ప్రకటనపై అనిల్ అంబానీ బాంబే హైకోర్టులో సవాల్ చేశారు. విచారించిన హైకోర్టు సింగిల్ బెంచ్, వాటిపై స్టే విధించడంతో పాటు భవిష్యత్తులో చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇచ్చింది. మోసపూరిత ఖాతాలుగా గుర్తించే విషయంలో ఆర్బీఐ మార్గదర్శకాలు పాటించలేదని పేర్కొంది.దీనితో మూడు బ్యాంకులు అప్పీలుకు వెళ్లాయి. విచారించిన హైకోర్టు డివిజన్ బెంచ్, సింగిల్ బెంచ్ ఉత్తర్వులను కొట్టివేసింది. ఈ క్రమంలో అనిల్ అంబానీ డివిజన్ బెంచ్ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయగా, చుక్కెదురైంది.

## తెలంగాణలో టాప్ 3 కులాలు ఇవే... నివేదిక విడుదల చేసిన ప్రభుత్వం

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వేకు సంబంధించిన అధికారిక గణంకాలను విడుదల చేసింది. ఈ సర్వే ప్రకారం రాష్ట్ర జనాభాలో వెనుకబడిన తరగతులు (బీసీలు) 56.36 శాతంతో అతిపెద్ద సామాజిక వర్గంగా నిలిచారు. జనాభా పరంగా మాదిగ, షేక్ ముస్లిం, ముదిరాజ్ తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. దేశంలోనే ఆదర్శవంతంగా, అత్యంత పారదర్శకంగా ఈ సర్వే ప్రక్రియను పూర్తి చేశామని ప్రభుత్వం ప్రకటించింది.ఈ భారీ కసరత్తు కోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.03 లక్షల మంది ప్రభుత్వ సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేశారు. ప్రజల నుంచి 'సెల్ఫ్ డిక్లరేషన్' పద్ధతిలో వివరాలను సేకరించారు. ఈ సర్వేలో భాగంగా మొత్తం 1,12,36,849 కుటుంబాలను సర్వే బృందాలు సందర్శించి, 3,55,50,759 మంది జనాభా వివరాలను నమోదు చేసినట్లు ప్రభుత్వం అధికారిక ప్రకటనలో తెలిపింది.

**సామాజిక వర్గాల వారీగా జనాభా వాటా**

సర్వే ఫలితాల ప్రకారం, రాష్ట్ర జనాభాలో బీసీల తర్వాత షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీలు) 17.42 శాతం, అగ్రవర్ణాలు (ఓసీలు) 15.79 శాతం, షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీలు) 10.43 శాతం చొప్పున ఉన్నారు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, సుమారు 4 శాతం మంది ప్రజలు తమకు ఎలాంటి కులం లేదని (చీశీ ఝుర్వ) తమ డిక్లరేషన్‌లో పేర్కొనడం గమనార్హం.

**కులాల వారీగా ప్రధాన వర్గాలు**

రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన కులాల జాబితాను పరిశీలిస్తే, 36.58 లక్షల మందితో (10.3 శాతం) మాదిగ సామాజిక వర్గం మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత 27.96 లక్షల మందితో (7.9 శాతం) షేక్ ముస్లింలు రెండో స్థానంలో, 26.39 లక్షల జనాభాతో (7.4 శాతం) ముదిరాజ్ సామాజిక వర్గం మూడో స్థానంలో ఉన్నాయి.

ఓసీ వర్గాల్లో: రెడ్డి సామాజిక వర్గం 4.8 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో కోమటి (1.4 శాతం), కమ్మ (1.0 శాతం), బ్రాహ్మణ (0.9 శాతం), కాపు/నాయుడు (0.7 శాతం), వెలమ (0.4 శాతం) ఉన్నారు.

బీసీ వర్గాల్లో: షేక్ ముస్లింలు (7.9 శాతం) అత్యధిక జనాభాతో ముందుండగా, ముదిరాజ్ (7.4 శాతం), యాదవ (5.7 శాతం), గౌడ్ (4.6 శాతం), మున్నూరుకాపు (3.9 శాతం) తర్వాతి స్థానాల్లో నిలిచారు.

ఎస్సీ వర్గాల్లో: మాదిగ (10.3 శాతం) సామాజిక వర్గం అత్యధిక జనాభా కలిగి ఉండగా, మాల (4.1 శాతం), బేడా (0.5 శాతం), మాల సేల్ (0.5 శాతం) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

ఎస్టీ వర్గాల్లో: లంబాడీలు 6.8 శాతం జనాభాతో అగ్రస్థానంలో నిలిచారు. కోయ (1.2 శాతం), గోండ్ (1.1 శాతం), ఎరుకుల (0.5 శాతం) వారి తర్వాత ఉన్నారు.

ఈ సర్వే ద్వారా వెల్లడైన గణంకాలు భవిష్యత్తులో ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాల రూపకల్పన, రాజకీయ సమీకరణాల్లో కీలక పాత్ర పోషించనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఏపీలో ఇంటింటి గణన ప్రారంభం...

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ప్రజలందరూ ఈ ప్రక్రియలో భాగస్వాములై, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.అమరావతిలోని తన నివాసంలో ంవ.ఎవఅంబం.స్త్రశీజ.అఅ వెబ్ సైట్ ద్వారా చంద్రబాబు వ్యక్తిగత వివరాలను నమోదు చేశారు. మొత్తం 33 ప్రశ్నలతో కూడిన ఈ సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియను ఏపీ జనగణన డైరెక్టర్ జె. నివాస్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెల 30వ తేదీ వరకు ప్రజలు స్వయంగా ఆన్‌లైన్‌లో తమ ఇళ్ల వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని, మే 1 నుంచి 30 వరకు ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వచ్చి భౌతికంగా వివరాలు సేకరిస్తారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలోని పౌరులందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు సమానంగా అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనికోసం కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం అవసరమని, ఈ లక్ష్య సాధనలో జనగణన కార్యక్రమం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో జనగణన జరగడం ఇదే తొలిసారి అని, ఇది కేవలం సమాచార సేకరణ మాత్రమే కాదని, రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని అభిప్రాయపడ్డారు.జనాభా లెక్కల కార్యక్రమం రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశలో భాగంగా ప్రస్తుతం ఇళ్ల గణన ప్రారంభమైందని, వచ్చే ఏడాది రెండో దశలో జనాభా లెక్కల సేకరణ చేపడతారని సీఎం వివరించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ నమోదు అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ సరైన వివరాలు నమోదు చేసి ఈ బృహత్కార్యాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఏపీలో భగ్గుమన్న సూరీడు.. నంద్యాలలో 45.1 డిగ్రీలు..

- మొదటి పేజి తరువాయి

ఎండల తీవ్రతకు ఇది అద్దం పడుతోంది.ఈ నేపథ్యంలో, రాబోయే 24 గంటల్లోనూ ఎండల తీవ్రత కొనసాగుతుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) హెచ్చరించింది. శుక్రవారం (ఏప్రిల్ 17) కూడా పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ముఖ్యంగా మన్యం, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరుతో పాటు రాయలసీమ జిల్లాల్లో గరిష్ఠంగా 43 నుంచి 44.5 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే సూచనలు ఉన్నాయని పేర్కొంది.అంతేకాకుండా, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వడగాలులు వీస్తాయని ఏపీఎస్డీఎంఏ హెచ్చరించింది. మన్యం, విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి, పోలవరం ప్రాంతాల్లోని సుమారు 30 మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 55 మండలాల్లో సాధారణ వడగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది.ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా మధ్యాహ్న వేళల్లో బయటకు వెళ్లవద్దని సూచించింది. వృద్ధులు, చిన్నారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

# లోక్‌సభలో.. గరం గరం!

- మొదటి పేజి తరువాయి

ఆయన గట్టిగా వాదించారు. ఈ బిల్లును వెంటనే అమలు చేయకుండా జనాభా గణన (సెన్సస్), నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే అమలు చేస్తామని చెప్పడంపైనా విపక్షాలు అభ్యంతరం తెలిపాయి. ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తోందని అఖిలేశ్ యాదవ్‌తో పాటు ఇతర ప్రతిపక్ష నేతలు ఆరోపించారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించడం ఈ బిల్లు ముఖ్య ఉద్దేశం కాగా, ఓబీసీ, ముస్లిం మహిళలకు ప్రత్యేక కోటా లేకపోవడమే ప్రస్తుత వివాదానికి కేంద్ర బిందువుగా మారింది.

**మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన అసదుద్దీన్ ఒవైసీ**

పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును మజ్లిస్ పార్టీ వ్యతిరేకించింది. పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ఈ రోజు మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టింది. సభలో వివిధ పార్టీలు డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించాయి. మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించారు.

ఈ బిల్లును నిరసిస్తూ ఆయన సాహిర్ లుధియాన్వి రాసిన ఒక కవితను లోక్ సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా అసదుద్దీన్ మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లును సభలో ప్రవేశపెట్టడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఈ చర్య మహిళా రిజర్వేషన్‌కు సంబంధించినది కాదని, ముస్లిం ప్రాతినిధ్యాన్ని తుడిచివేసే చర్య అని ఆరోపించారు. ఈ బిల్లు జనాభా ఎక్కువగా ఉన్నరాష్ట్రాలకు మరింత అధికారం ఇస్తుందని అన్నారు.

డీలిమిటేషన్ బిల్లుపై ఆయన మాట్లాడుతూ, బిల్లు ప్రజాస్వామ్య, సమాఖ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ఉందని విమర్శించారు. దక్షిణాది ప్రాంతాలకు సభలో ప్రాతినిధ్యం లేకుండా ఈ బిల్లు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, డీలిమిటేషన్ బిల్లును కాంగ్రెస్, ఎస్పీ, డీఎంకే సహా వివిధ పార్టీలు వ్యతిరేకించాయి.

## గృహిణులకు రూ.2,500, నిరుద్యోగులకు రూ.4,000... భారీ హామీలతో 'టీవీకే' మానిఫెస్టో ఆవిష్కరించిన విజయ్

నటుడి నుంచి రాజకీయ నేతగా మారిన విజయ్, తన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీని రాబోయే ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా, భారీ సంక్షేమ పథకాలు, టెక్నాలజీ ఆధారిత పాలన హామీలతో కూడిన పార్టీ మేనిఫెస్టోను గురువారం సాయంత్రం విడుదల చేశారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా, సామాజికంగా పునర్నిర్మించేందుకు రంగాలవారీగా సంస్కరణలు చేపడతామని ప్రకటించారు. సంప్రదాయ సంక్షేమ పథకాలతో పాటు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతను పాలనలో ప్రవేశపెట్టడం ద్వారా వినూత్న మార్పునకు శ్రీకారం చుడతామని విజయ్ స్పష్టం చేశారు.ప్రజాకర్షక పథకాలకు మేనిఫెస్టోలో పెద్దపీట వేశారు. గృహిణులకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులకు రూ.4,000, డిప్లొమా హోల్డర్లకు ?2,500 భృతి అందిస్తామని హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఐదు లక్షల మందికి రూ.18,000 చొప్పున ఉపాధి ఆధారిత మద్దతు పథకాన్ని ప్రకటించారు. దీంతో పాటు, ఇంటర్న్‌షిప్ చేసే యువతకు రూ.5,000 నుంచి రూ.8,000 వరకు స్టైఫండ్ ఇస్తామని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు అందించే పింఛనును నెలకు రూ.3,000కు పెంచుతామని, దాదాపు 15 లక్షల మందికి ఈ ప్రయోజనం చేకూరుస్తామని పేర్కొన్నారు.మహిళా సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, రూ.5 లక్షల వరకు వడ్డీలేని రుణాలు, పేద యువతుల వివాహానికి ఒక సవర బంగారం, పట్టు చీరతో కూడిన ఆర్థిక సహాయం అందిస్తామని వాగ్దానం చేశారు. ప్రభుత్వ భూముల్లో అర్హులైన వారికి ఉచితంగా ఇంటి పట్టాలు ఇస్తామన్నారు.

ఆరోగ్య రంగంలో ఉచిత వైద్య పరీక్షలు, తక్కువ ధరలకే మందులు, క్యాన్సర్ బాధితుల కోసం ప్రత్యేక బీమా సౌకర్యం కల్పిస్తామని టీవీకే హామీ ఇచ్చింది. ప్రాథమిక సేవలకు అత్యంత ప్రాధాన్యమిస్తూ, ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇంటింటికీ కుళాయి ద్వారా తాగునీరు, ఏడాదికి ఆరు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేస్తామని ప్రకటించారు. రైతులకు అండగా నిలుస్తూ, ఐదు ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతుల రుణాల్లో 50 శాతం మాఫీ చేస్తామని, సౌరశక్తి ప్రాజెక్టులను ప్రోత్సహిస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచారు. మత్స్యకారులకు కనీస మద్దతు ధర, చేపల వేట లేని సమయంలో రూ.27,000 ఆర్థిక సహాయం, రూ.25 లక్షల బీమా కవరేజీ కల్పిస్తామన్నారు.ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి అంగన్‌వాడీ సిబ్బందికి రూ.18,000, పారిశుద్ధ్య కార్మికులకు రూ.10,000 వేతనం, దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు రూ.15 లక్షల ప్రయోజనం కల్పిస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో శాంతిభద్రతలకు ప్రాధాన్యత ఇస్తూ, "డ్రగ్-ఫ్రీ తమిళనాడు" కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని విజయ్ ప్రకటించారు. ఆర్థికంగా, 2036 నాటికి తమిళనాడును 1.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల కోసం రూ.15,000 కోట్లతో భద్రతా నిధిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ మేనిఫెస్టో ద్వారా సంక్షేమ పథకాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధిని జోడించి ఏప్రిల్ 23న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు టీవీకే సిద్ధమవుతోంది.

## జగన్ బతుకే ఒక అరాచకం

వైసీపీ అధినేత జగన్ నిన్న జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యల పట్ల మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో స్పందించారు. జగన్ బతుకే ఒక అరాచకమని, ఆయనకు అభివృద్ధి చేయడం తెలియదని, గొడ్డలి రాజకీయమే తెలుసని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుండటాన్ని చూసి ఓర్వలేకే జగన్ కులాల మధ్య చిచ్చుపెట్టి అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. గురువారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ విషయంలో జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని రవింద్ర మండిపడ్డారు. "ఐదేళ్ల పాటు నిధులు, బిల్లులు ఇవ్వకుండా హార్బర్ నిర్మాణాన్ని అడ్డుకుని, మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీసింది జగన్. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు వేగవంతం చేసి, 901 మీటర్ల జెట్టీ, కోల్డ్ స్టోరేజ్‌లతో ఆధునిక హార్బర్‌గా పూర్తి చేస్తుంటే.. మత్స్యకారులను రెచ్చగొట్టేలా అసత్యాలు మాట్లాడుతున్నారు" అని విమర్శించారు.

**దేశ రక్షణ సంస్థపై జగన్ వైఖరి దుర్మార్గం**

జువ్వలదిన్నెలో దేశ రక్షణకు కీలకమైన 'సాగర్ డిఫెన్స్' సంస్థకు కేంద్ర అనుమతితో భూమి కేటాయిస్తే, దానిని తరిమికొడతాననడం జగన్ దుర్మార్గపు ఆలోచనకు నిదర్శనమని కొల్లు రవింద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "తల్లి, చెల్లిని వెళ్లగొట్టారు, సొంత బాబాయినే వేసేశారు. ఇప్పుడు దేశ రక్షణ సంస్థను కూడా తరిమికొడతానంటున్నారు. అంటే జగన్‌కు దేశం మీద కూడా భక్తి లేదు. ఆయనకు తెలిసింది గొడ్డలి పార్టీ, గొడ్డలి గుర్తు.. నరుక్కుంటూ పోవడమే" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

**అభివృద్ధి, పెట్టుబడులకు జగన్ శత్రువు**

గత ఐదేళ్లలో 800 పరిశ్రమలను రాష్ట్రం నుంచి తరిమికొట్టిన చరిత్ర జగన్‌దని రవింద్ర ఆరోపించారు. "కియా, అమరరాజా వంటి సంస్థలను బెదిరించి పొరుగు రాష్ట్రాలకు పంపారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి వస్తుంటే చూసి ఓర్వలేకపోతున్నారు. నేను వస్తే చట్టాలు మార్చేస్తానంటూ పెట్టుబడిదారులను మళ్లీ భయపెట్టాలని చూస్తున్నారు. విధ్వంసమే నైజంగా ఉన్న జగన్‌ను ప్రజలు నమ్మకే 11 సీట్లకు పరిమితం చేశారు" అని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, జీవో 217ను రద్దు చేసి, వేట నిషేధ భృతిని పెంచి, వారికి అండగా నిలుస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

**తమిళనాడు బోట్ల విడుదల అంశంలో జగన్ దుష్ప్రచారం**

తమిళనాడు మత్స్యకారుల బోట్లను పట్టుకున్న తర్వాత, వాటిని యువనేత నారా లోకేశ్ చెప్పడం వల్లే పోలీసులు విడుదల చేశారని జగన్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం, దురదృష్టకరం అని కొల్లు రవీంద్ర కొట్టిపడేశారు. ఈ అంశాన్ని రాజకీయంగా మార్చి లబ్ది పొందాలని జగన్ ప్రయత్నించడం బాధాకరమని అన్నారు. వాస్తవానికి, ఈ బోట్ల విషయంలో స్థానిక గ్రామాల ప్రజలు జోక్యం చేసుకున్నారని వెల్లడించారు. "ఇది మా గ్రామాల మధ్య ఉన్న సమస్య. మేమే చర్చించుకుని పరిష్కరించుకుంటాం" అని వారు కోరారని తెలిపారు. వారి అభిప్రాయాన్ని, ఐక్యతను గౌరవిస్తూ, వారి నిర్ణయం ప్రకారమే మేము ముందుకు వెళ్లాం... అంతేకానీ, ఇందులో లోకేశ్ గారి ప్రమేయం ఉందనడం పచ్చి అబద్ధం అని కొల్లు రవీంద్ర వివరించారు."నిజానికి, సముద్ర గస్తీ విషయంలో గత జగన్ ప్రభుత్వ హయాంలోనే తీవ్ర నిర్లక్ష్యం జరిగింది. 2017 వరకు ఇతర రాష్ట్రాల బోట్లు రాకుండా మెరైన్ బోట్లు గస్తీ కాస్తుండేవి. కానీ 2019 తర్వాత ఆ గస్తీ పూర్తిగా నిలిచిపోయింది. బోట్ల రిపేర్లు, మెయింటెనెన్స్‌కు నిధులు ఇవ్వకపోవడం, సిబ్బందిని తొలగించడం వంటి చర్యలతో సముద్ర సరిహద్దులు బలహీనపడ్డాయి. ఆ కారణంగానే తమిళనాడు బోట్లు మన సముద్ర జలాల్లోకి చొరబడి మత్స్య సంపదను దోచుకుపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిని గుర్తించిన వెంటనే చంద్రబాబు నాయుడు గారు, నారా లోకేశ్ గారు అధికారులను అప్రమత్తం చేశారు. తక్షణమే 650 హార్స్ పవర్ ఇంజిన్లతో కూడిన స్పీడ్ బోట్లను ఏర్పాటు చేసి గస్తీని పటిష్టం చేశాం. అక్రమంగా ప్రవేశిస్తున్న బోట్లను నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాం.

వాస్తవాలు ఇలా ఉంటే, జగన్ మాత్రం నిజాన్ని దాచిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు" అని కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.

## మహిళా బిల్లుతో దేశ రాజకీయాల దిశ, దశ మారతాయి

మహిళా రిజర్వేషన్ బిల్లు దేశ రాజకీయాల దిశ, దశను మార్చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశ జనాభాలో సగభాగమైన మహిళలు నిర్ణయాధికార ప్రక్రియలో పాలుపంచుకోవడం ద్వారా దేశానికి కొత్త దిశానిర్దేశం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కీలక బిల్లును గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్... రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026, డీలిమిటేషన్ బిల్లు, 2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు, 2026లను సభ ముందు ఉంచారు. అయితే, ఈ బిల్లును ప్రవేశపెట్టే సమయంలో విపక్షాలు మూజువాణి ఓటింగ్‌ను అంగీకరించలేదు. ఓట్ల విభజన (డివిజన్)కు పట్టుబట్టడంతో సభలో ఓటింగ్ నిర్వహించాల్సి వచ్చింది.బిల్లు ప్రవేశపెట్టడానికి అనుకూలంగా 251 ఓట్లు, వ్యతిరేకంగా 185 ఓట్లు పోలైనట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. సాధారణంగా లోక్‌సభలో మూజువాణి ఓటు ద్వారానే తీర్మానాలు ఆమోదిస్తారు. కానీ, ఫలితంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పుడు సభ్యుల కోరిక మేరకు డివిజన్ నిర్వహిస్తారు. ఆటోమేటిక్ ఓట్ రికార్డర్ వ్యవస్థ ద్వారా ఈ ప్రక్రియను పూర్తిచేశారు. ఆ తర్వాత ఓటు స్లిప్పుల ద్వారా జరిగిన ఓటింగ్‌లో మొత్తం 333 మంది సభ్యులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, పార్టీలు ఈ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దని విజ్ఞప్తి చేశారు. వికసిత భారత్ ఏ2047 లక్ష్యాన్ని చేరుకోవడంలో మహిళా రిజర్వేషన్లు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. గతంలో ఈ బిల్లును వ్యతిరేకించిన వారికి మహిళా ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారని ఆయన వ్యాఖ్యానించారు.

## రేవంత్ రెడ్డి వాదన విని తెలంగాణ ప్రజలు నవ్వుతున్నారు

డీలిమిటేషన్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వితండవాదం చేస్తున్నారని, ఆయన చెబుతున్నది విని తెలంగాణ ప్రజలు కూడా నవ్వుతున్నారని బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య అన్నారు. రాష్ట్రాల జీఎస్‌డీపీ ఆధారంగా లోక్ సభ సీట్ల సంఖ్యను పెంచాలన్న రేవంత్ రెడ్డి ప్రతిపాదనపై ఆయన మండిపడ్డారు. సీట్ల పెంపునకు, జీఎస్‌డీపీ ముడిపెట్టాలన్న తెలంగాణ సీఎం సలహా అత్యంత మూర్ఖంగా ఉందని అన్నారు. అసలు ఆయనకు ఆ సలహా ఎవరిచ్చారో కానీ అందరూ నవ్వుతున్నారని చురక అంటించారు. లోక్ సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న విపక్ష పార్టీలు, దక్షిణాది పార్టీల వ్యాఖ్యలను సూర్య తప్పుబట్టారు. డీలిమిటేషన్‌పై విపక్షాల వాదన అర్థరహితంగా ఉందని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. డీలిమిటేషన్‌పై ప్రతిపక్షాలు దక్షిణాది రాష్ట్రాల ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల ఆదాయం అనేది ప్రతి సంవత్సరం మారుతుందని తెలిపారు. దానిని డీలిమిటేషన్‌కు ప్రాతిపదికగా తీసుకోవాలని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. ఆదాయం ప్రకారం ఓట్లు లేదా ప్రాతినిధ్యం ఇవ్వాలనుకుంటే దేశంలో అత్యధిక ఆదాయం ఉన్న అంబానీకి లక్ష ఓట్లు ఇవ్వవలసి వస్తుందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాలు మహిళా రిజర్వేషన్ బిల్లును పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పుడు కూడా మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడానికే చూస్తున్నాయని అన్నారు. డీలిమిటేషన్‌ను సాకుగా చూపి మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వేగంగా అమలు చేద్దామంటే విపక్షాలు యూటర్న్ తీసుకుంటున్నాయని అన్నారు.కాంగ్రెస్ నాడు అత్యంత దారుణంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను విభజించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ చేసిన విభజన బ్రిటిష్ వారి కంటే దారుణంగా ఉందని అన్నారు. ఏపీ, తెలంగాణ విభజనను కాంగ్రెస్ పాకిస్థాన్, భారత్ విభజనతో పోల్చారు. విభజన సమయంలో కాంగ్రెస్ అనుసరించిన విధానం వల్ల రెండు రాష్ట్రాల మధ్య నేటికీ ఘర్షణ వాతావరణం నెలకొందని ఆన్నారు.

## నారీ శక్తి చట్టం చరిత్రాత్మకం

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తీసుకువచ్చిన 'నారీ శక్తి వందన్ అధినియం సవరణ బిల్లు' ఒక చరిత్రాత్మక ముందడుగు అని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా పాలనలో వారికి సముచిత స్థానం దక్కుతుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళా సాధికారతకు జనసేన పార్టీ మాటలతో కాకుండా చేతలతో ఎప్పుడూ మద్దతుగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్న పవన్ కల్యాణ్, "2019 ఎన్నికల్లో మేము వాగ్దానం చేసినట్లుగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల పట్ల మా నిబద్ధత, సమాన అవకాశాలు, సరైన ప్రాతినిధ్యంపై మాకున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది" అని తెలిపారు. మహిళలు సమాజానికి పునాది అని, కుటుంబాలను తీర్చిదిద్దడం నుంచి దేశ నిర్మాణంలో పాలుపంచుకోవడం వరకు వారి పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. "మహిళ ఎదిగితే దేశం ఎదుగుతుంది. ఇది వారికి కొత్త హక్కులు ఇవ్వడం కాదు, వారికి న్యాయంగా చెందాల్సిన వాటిని తిరిగి ఇవ్వడం. బలమైన మహిళలు బలమైన కుటుంబాలను నిర్మిస్తారు. బలమైన కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయి. ఇకపై 'నారీ శక్తి' కేవలం నినాదం కాదు, మన నాగరికతకు బలంగా నిలుస్తుంది. న్యాయమైన, సమానమైన, సాధికారత కలిగిన భారతదేశాన్ని నిర్మించడానికి ఈ స్ఫూర్తితో ముందుకు సాగుదాం" అని పవన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న భారత మహిళల విజయాలను ఆయన కొనియాడారు. సైప్రస్‌లో జరిగిన ఉమెన్స్ క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో గెలిచి, ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌కు సవాల్ చేసే హక్కును పొందిన తొలి భారతీయ మహిళగా ఆర్. వైశాలి చరిత్ర సృష్టించడాన్ని ప్రస్తావించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఇస్రో శాస్త్రవేత్త రీతూ కరిధాల్ నుంచి ఒలింపిక్స్‌లో పీవీ సింధు, మీరాబాయి చాను, బాక్సింగ్‌లో నిఖత్ జరీన్ వరకు ఎందరో మహిళలు దేశానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన దాక్షాయణి వేలాయుధన్, హంసా మెహతా, దుర్గాబాయి దేశ్‌ముఖ్, విజయలక్ష్మీ పండిట్, రాజకుమారి అమృత్ కౌర్ వంటి వారి సేవలను పవన్ గుర్తు చేసుకున్నారు. "ప్రతిభకు అవకాశం తోడైనప్పుడు, మహిళలు నాయకత్వం వహిస్తారు, రాణిస్తారు, దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తారని ఈ విజయాలన్నీ నిరూపిస్తున్నాయి" అని ఆయన పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పనులు ఇకపై ఎస్ఎంసీలకే...

- మొదటి పేజి తరువాయి

మౌలిక సదుపాయాలకు సంబంధించిన చిన్న పనులను స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలకు అప్పగించి వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఉన్నతాధికారులతో అమరావతిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 3 స్టార్ మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెయ్యి మందికి పైగా విద్యార్థులున్న 60 పాఠశాలల్లో 5 స్టార్ సౌకర్యాలు ఏర్పాటు చేయడంపై దృష్టి సారించాలన్నారు. లీక్ ప్రూఫ్ భవనాలు, తాగునీరు, టాయిలెట్లు, పెయింటింగ్ వంటి పనులను ఎస్ఎంసీలకే అప్పగించాలని సూచించారు. అయితే, మోడల్ ప్రైమరీ స్కూళ్లలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను మాత్రం రాష్ట్ర పాఠశాల మౌలిక సదుపాయాల సంస్థ ద్వారానే చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్యను పెంచేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని లోకేష్ ఆదేశించారు. ఇందుకోసం 'డోర్ టు డోర్' క్యాంపెయిన్ నిర్వహించాలని, ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములను చేయాలని సూచించారు. ఈ ఏడాది 10 శాతం అడ్మిషన్ల పెరుగుదలను లక్ష్యంగా పెట్టుకోవాలని, డ్రాపవుట్లను సున్నా స్థాయికి తీసుకురావాలని స్పష్టం చేశారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# మీ ఇంటి నుంచే ఇంటి వివరాలు నమోదు చెయ్యండి..జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ..





విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 16, దేశంలో మొట్టమొదటి డిజిటల్ జన గణన తొలిదశలో భాగంగా ప్రారంభమైన స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్ – ఎస్ఈ)లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమ ఇంటి నుంచే సమాచారాన్ని నమోదు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ కోరారు. ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు స్వీయ గణన జరగనున్న నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రత్యేక స్టాల్‌ను ప్రారంభించారు. ఈ స్టాల్ ద్వారా ప్రజలకు సెల్ఫ్ ఎన్యూమరేషన్‌పై అవగాహన కల్పించనున్నారు. కచ్చితమైన డేటాతో పాటు కీలకమైన జనగణనలో విస్తృత ప్రజాభాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ సౌకర్యాన్ని కల్పించినట్లు వివరించారు. హెచ్ టి పి పి ఎస్ /సి .సెన్సస్ .గవర్నమెంట్ .ఇన్ పోర్టల్ ద్వారా ప్రజలు తమ వివరాలను పొందుపరుచుకోవచ్చన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ వల్ల సమయం ఆదా అవడంతో పాటు కచ్చితమైన డేటా పొందేందుకు వీలుంటుందన్నారు. 34 అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిన అనంతరం ప్రివ్యూ చేసుకొని, ఫైనల్‌గా సబ్‌మిట్ చేయాలన్నారు. ఆ సమయంలో హెచ్ అక్షరంతో మొదలయ్యే 11 అంకెల విశిష్ట సంఖ్య (ఎస్ఈ ఐడీ) జనరేట్ అవుతుందని.. భవిష్యత్తులో గణాంక సిబ్బంది (ఎన్యూమరేటర్) వచ్చినప్పుడు ఎస్ఈ ఐడీని వారికి చూపించడం ద్వారా డేటా ధ్రువీకరణ పూర్తవుతుందని తెలిపారు. అదే విధంగా ఈ నెల 30 వరకు 15 రోజుల అవుట్‌రీచ్ క్యాంపయిన్‌లో భాగంగా ఒక్కోరోజు ఒక్కో వర్గం లక్ష్యంగా స్వీయ గణనపై ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. స్వీయ గణనలో ప్రజలందరూ పాల్గొని జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జేసీ ఇలక్కియ కోరారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో టీవీ సతీష్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్‌రెడ్డి, మెజిస్టీరియల్ సెక్షన్ సూపరింటెండెంట్ ఎం.వెంకట రామయ్య, సీపీవో వై.శ్రీలత, సెన్సస్ మాస్టర్ ట్రైనర్ డా. కొల్లేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు 'పీఎం రాహత్' పథకం వరం.. మంత్రి వై. సత్య కుమార్ యాదవ్..





విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 16, రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే ఆలస్యం చేయకుండా సమయానికి చికిత్స అందిస్తే గాయపడిన వారి ప్రాణాలను రక్షించడం సాధ్యమవుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రమాద బాధితులకు అత్యవసర వైద్య సేవలు త్వరితగతిన అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం రాహత్ పథకం ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు విజయవాడలోని డాక్టర్ ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆడిటోరియంలో హాల్‌లో పీఎం రాహత్ (ప్రధాన మంత్రి రోడ్ యాక్సిడెంట్ హాస్పిటలైజేషన్ అండ్ అష్యూర్డ్ ట్రీట్మెంట్ స్కీమ్) పై రాష్ట్ర స్థాయి భాగస్వాముల సంప్రదింపుల సమావేశానికి గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సమయానికి, నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఇందుకు పీఎం రాహత్ పథకం క్యాష్ లెస్ సేవలు 1 లక్ష 50 వేల వరకు అందిస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని మంత్రి సూచించారు. ముఖ్యంగా ఆసుపత్రులు, అంబులెన్స్ సేవలు, పోలీసులు మరియు ఇతర సంబంధిత శాఖలు పరస్పర సహకారంతో పనిచేస్తేనే బాధితులకు తక్షణ సహాయం అందుతుందని అన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక భారం లేకుండా చికిత్స అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని, ప్రతి ఆసుపత్రి దీనిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని మంత్రి సూచించారు. ప్రజల్లో కూడా ఈ పథకం పై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల పరిస్థితిపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో కుటుంబానికి ఆదారమైన వ్యక్తి ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం ఆర్థికంగా దెబ్బతినడమే కాకుండా పిల్లల భవిష్యత్తు కూడా ప్రభావితమవుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, రోడ్లపై ఉన్న బ్లాక్ స్పాట్స్, డివైడర్ల మధ్య అకస్మాత్తుగా వాహనాలు రావడం వంటి అంశాలను గుర్తించామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు 'గోల్డెన్ అవర్' విధానాన్ని 108 అంబులెన్స్ సేవల ద్వారా సమర్థవంతంగా రాష్ట్రంలో అమలు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ప్రమాదం జరిగిన మొదటి గంటలో వైద్య సేవలు అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతున్నాయని తెలిపారు. ఈ విధానం విజయశాతం గతంతో పోలిస్తే గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. ప్రమాద బాధితులకు తక్షణ నగదు రహిత వైద్య సేవలు అందించేందుకు పీఎం రాహత్' పథకం అమలులో ఉందని తెలిపారు. ఈ పథకం ద్వారా బాధితులకు ఎటువంటి ముందస్తు చెల్లింపులు లేకుండా చికిత్స అందుతున్నట్లు చెప్పారు. గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు 'స్టెమీ కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నామని, ఈ కార్యక్రమం ద్వారా వేలాది మంది ప్రాణాలు రక్షించగలిగామని తెలిపారు. రాష్ట్రంలో అత్యాధునిక వైద్య సదుపాయాల అభివృద్ధి దిశగా 14 క్రిటికల్ కేర్ బ్లాకులను నిర్మించగా, మరిన్ని బ్లాకుల నిర్మాణానికి చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రమాద రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడం, ప్రతి ఒక్కరి ప్రాణాన్ని కాపాడడం మనందరి సామూహిక బాధ్యత అని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ సౌరభ్ గౌర్ మాట్లాడుతూ... 2025లో రాష్ట్రంలో సుమారు 18,380 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయని తెలిపారు. వీటిలో ఎక్కువగా నేషనల్, స్టేట్ హైవేలు మరియు ప్రధాన రోడ్లపైనే జరిగాయని పేర్కొన్నారు. ప్రమాదాలకు అతివేగం (79%) ప్రధాన కారణమని, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, మొబైల్ వినియోగం కూడా కారణాలని వివరించారు. సాయంత్రం 6 నుంచి 9 గంటల మధ్య ప్రమాదాలు అధికంగా నమోదవుతున్నాయని చెప్పారు. పీఎం రాహత్' పథకం ద్వారా బాధితులకు రూ. 1.50 లక్షల వరకు ముందస్తు చెల్లింపులు లేకుండా చికిత్స అందుతున్నదని, 'గోల్డెన్ అవర్'లో అత్యవసర వైద్యం అందించేందుకు ప్రభుత్వ-ప్రైవేట్ ఆసుపత్రులను అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. ప్రతి 100 కిలోమీటర్లకు ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేసి వైద్య సేవలను మరింత అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ... జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే సుమారు 130 బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి, అందులో 27 కీలక ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వచ్చే ఏడాదిలో ప్రమాదాలను 50% తగ్గించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. 'పీఎం రాహత్' పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, బాధితులకు తక్షణ చికిత్స అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సామాజిక బాధ్యతగా ప్రమాద బాధితులను ఆసుపత్రులకు తరలించే గుడ్ సమారిటన్స్'ను ప్రోత్సహిస్తున్నామని, ప్రతి నెల రోడ్డు భద్రతా కమిటీ సమావేశాలు నిర్వహిస్తూ శాఖల మధ్య సమన్వయం పెంచుతున్నామని వెల్లడించారు. రోడ్డు భద్రతలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ ఎన్. సూర్యచంద్రరావు, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎస్. వెంకటేశ్వరరావు, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. రఘునందన్ రావు, వివిధ ఆసుపత్రుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గరుడ అవార్డు పోటీల పునఃప్రారంభానికి కూటమి ప్రభుత్వానికి శింగరకొండయ్య చౌదరి కృతజ్ఞతలు



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 16: చిలకలూరిపేట : తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర నాట్య కళాపరిషత్ ద్వారా మహతి ఆడిటోరియం వేదికగా ప్రతి సంవత్సరం నిర్వహించే సాంస్కృతిక పోటీలను గత ప్రభుత్వం విస్మరించిన విషయం తెలిసిందే. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఈ పోటీలను మళ్లీ ప్రతిష్టాత్మకంగా పునఃప్రారంభించడం జరిగిందని రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యదర్శి గోరంట్ల శింగర కొండయ్య చౌదరి తెలిపారు. ఈ పోటీలలో విజేతలకు ప్రతిష్టాత్మకమైన "గరుడ అవార్డులు" ప్రదానం చేయబడతాయి. పౌరాణిక, చారిత్రాత్మక, సామాజిక నాటికలు, పౌరాణిక ఏకపాత్రాభినయాలు, లలిత సంగీత విభాగాల్లో ప్రతిభ కనబరిచిన కళాకారులకు ఈ అవార్డులు అందజేయబడతాయి. కళలకు పుట్టినిల్లుగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇలాంటి గొప్ప సాంస్కృతిక పోటీలను తిరిగి ప్రారంభించి కళాకారులను ప్రోత్సహించే సత్సంప్రదాయానికి ప్రాధాన్యం ఇస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాజీ మంత్రి మరియు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కు శింగరకొండయ్య చౌదరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ పోటీల పునఃప్రారంభానికి విశేషంగా కృషి చేసిన శ్రీ వెంకటేశ్వర నాట్య కళాపరిషత్ కమిటీ సభ్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# విజయవాడ నగర అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం..జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.



విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 16, జిల్లా కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి. లక్ష్మీశ గురువారం ఉదయం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం లోని తమ చాంబర్లో శాఖాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా నగరంలోని మినీ ఎస్టిపిల పురోగతి, డివిజన్ల పెంపు, జనగణన శిక్షణ కార్యక్రమాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. అలాగే, వీఎంసి సిబ్బందిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు క్రీడా కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. ఈ క్రీడా కార్యక్రమాలను ఏప్రిల్ 25, ఏప్రిల్ 26 తేదీలలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు డాక్టర్ డి. చంద్రశేఖర్, ఏ. రవీంద్రరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, సూపరింటెండింగ్ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, డెప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన తదితరులు పాల్గొన్నారు...

# టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన షేక్ కరీముల్లాకు ఘన సన్మానం



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 16: చిలకలూరిపేట: తెలుగుదేశం పార్టీలో రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లాకు మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు, ఉద్యోగులు ఘన సన్మానం నిర్వహించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో పాటు పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆశీస్సులతో కరీముల్లా రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్‌లోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, సభ్యులు కలిసి ఆయనను అభినందించారు. పార్టీలో అప్పగించిన ప్రతి బాధ్యతను కష్టపడి, నిబద్ధతతో పూర్తి చేస్తూ, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని విజయం సాధించిన నాయకుడిగా కరీముల్లా పేరు తెచ్చుకున్నారని వారు పేర్కొన్నారు. నియోజకవర్గంలో తనదైన శైలిలో పార్టీకి సేవలందిస్తూ, టిడిపి కరీముల్లాగా ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. ఆయనకు ఈ పదవి రావడం పట్ల తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు మార్కెట్ యార్డ్ సెక్రటరీ తిరుమల రాయుడు మాట్లాడుతూ, చైర్మన్‌గా ఎలా పనిచేయాలో కరీముల్లా చూపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, మార్కెట్ యార్డ్ సభ్యులు, ఉద్యోగులు పాల్గొని కరీముల్లాకు శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీల ద్రోహి జగన్మోహన్ రెడ్డితో చేతులు కలిపిన రామచంద్ర యాదవ్..రాచకొండ లక్ష్మయ్య..



గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 16, బీసీల ద్రోహి జగన్మోహన్ రెడ్డితో చేతులు కలిపిన బీవైసి పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ దుర్మార్గం బీసీలను మోసం చేయాలని చూస్తే ఖబర్దార్ ఈరోజు తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు అన్నగారిన వర్గాలకు పెద్దపీట వేసి రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా బలపరిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ ఈరోజు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజధాని అమరావతి నిర్మాణం ఆపి రైతులు ను ఎన్ని రకాలుగా ఇబ్బంది పెట్టినప్పుడు ఎక్కడికి పోయారు. రామచంద్ర యాదవ్ బోడె నేడు నీ షాడో బాస్ ఆదేశాలుతో అమరావతిలో 1000 ఎకరాలు అంటూ బీసీల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు డ్రామాలు ఆడుతున్నావు తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు, అమరావతి కోసం పోరాడిన వేలాది మంది బిసి బిడ్డలు ఉన్నారు, వాళ్ళ పోరాటం ముందు నీవు పూచిక పుల్ల అంత గతం లో బీసీ బిడ్డ అమర్నాథ్ గౌడ అనే పిల్లాడిని పెట్రోల్ పోసి కాల్చినప్పుడు ఎక్కడికి పోయావు, మీ సామాజిక వర్గానికి చెందిన తోట రామచంద్రయ్య ను అతి దారుణంగా హత్య చేసినప్పుడు మాట్లాడినవా ఆ కుటుంబాన్ని పరామర్శించావా, న్యాయం చేయమని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించావా, నీ ప్రయోజనం కోసం నీలాంటి స్వలాభం చూసుకునే బీసీ నాయకులు ఉన్నంత కాలం మాలాంటి బీసీ సోదరులకు అన్యాయం జరుగుతూనే ఉంటుంది జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు..

# ఈ నెల 17, 18 తేదీల్లో నగరంలో పలు ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాలో అంతరాయం..కమిషనర్ కె.మయూర్ అశోక్..



గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 16, తక్కెళ్లపాడు హెడ్ వాటర్ వర్క్స్ లో పంపింగ్ లైన్ పై ఏర్పడిన లీకు మరమత్తు పనుల వలన 17వ తేదీ ఉదయం 6 గంటల నుండి హెడ్ వాటర్ వర్క్స్ ఫిల్టరేషన్ పాయింట్ ని పూర్తిగా నిలుపుదల చేయడం జరుగుతుంది మరమత్తు పనులు 17 ఉదయం నుండి 18వ తేదీ ఉదయం వరకు జరుగుతాయని, 18వ తేదీ సాయంత్రం పాక్షికంగా, 19వ తేదీ ఉదయం నుండి యధావిధిగా త్రాగునీటి సరఫరా జరుగుతుందని తెలిపిన కమిషనర్ నెహ్రూ నగర్, శారదా కాలనీ, వసంతరాయపురం, హెచ్.యల్.ఆర్, హనుమయ్య నగర్, స్తంబాలగరువు, శ్యామల నగర్, గుజ్జనగుండ్ల, కోర్టు కాంపౌండ్, ఏ.టి అగ్రహారం, ఏ.యం.సి, హౌసింగ్ బోర్డు, బి.ఆర్ స్టేడియం, ఐ.పి.డి కాలని, నల్లచెరువు, శ్రీనివాసరావు పేట, కే.వి.పి కాలని, రాజీవ్ గాంధీ నగర్, తారకరామ నగర్, రిజర్వాయర్ల పరిధిలోని ప్రాంతాలకు సరఫరాలో అంతరాయం కల్గుతుంది నగర ప్రజలకు త్రాగునీటి సరఫరాలో అంతరాయంకు సహకరించి, ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపిన కమిషనర్

# జలధార - జలహారతి 100 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 16: గురువారం, స్థానిక కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక పై జలధార – జలహారతి కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పాత్రికేయ సమావేశమును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 15వ తేదీ నాటికి జిల్లాలో సాగునీరు విడుదలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం వాతావరణం లో ఏలినైనో కారణంగా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటుందని, దీనివలన ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని, ఈ పరిస్థితి ఏప్రియల్ 19 వ తారీకు వరకు ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజలు అత్యవసరమైన పరిస్థితిలో మాత్రమే బయటికి రావాలని ఆయన చెప్పారు. పిల్లలను సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే బయటకు వెళ్ళుటకు అనుమతించాలని తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని ఆయన చెప్పారు. ప్రతి ఆసుపత్రి, అంగనవాడి కేంద్రాల్లో మరియు సచివాలయాల పరిధిలో ఓ ఆర్ ఎస్ మరియు జింక్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని అవసరమైన వారు వాటిని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలధార – జలహారతి కార్యక్రమాన్ని చేపట్టి 100 రోజుల ప్రణాళిక చేపట్టాలని తెలిపినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గంలో ఒక ప్రాంతంలో మొక్కలు నాటడం, గ్రామ సభతో మొదలుపెట్టడమైనదని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లా డెల్టా ప్రాంతమని ఇక్కడ 30 శాతం కృష్ణ పశ్చిమ డెల్టా ద్వారా దాదాపు 5 లక్షల ఎకరాల ఇరిగేషన్ ఉందని, బాపట్ల జిల్లా నదిని ఆనుకుని ఉన్న ప్రాంతమని ఇక్కడ లంక గ్రామాలలో ఎటువంటి త్రాగు నీళ్ళు, వర్షపు నీటి నిల్వ, చెరువులు వాగులు వంకలు ఉండవని, అక్కడ నీళ్ళ సమస్య ఉంటుందని ఆయన చెప్పారు. నీటి భద్రత చాలా ముఖ్యమని ఆయన తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో జలధార – జలహారతి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. రేపు ఎల్లుండి గ్రామాలలో జల గ్రామసభలు, పట్టణ ప్రాంతంలో వార్డు సభలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నీళ్ళ సమస్యలు గురించి ఆ సభలలో చర్చించి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన చెప్పారు. భారత ప్రధాని మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజాజన్ భాగీదారీ అని అన్నారని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో, పట్టణంలో జల చిత్రపటం తయారు చేయడం జరుగుతుందని అందులో త్రాగునీరు, సాగునీరు ఎక్కడి నుండి వస్తుంది మొదలు వివరాలు ఉంటాయని ఆయన చెప్పారు. నీరు పారే చోట ఏ విధమైన సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించుకునే దిశగా ఆలోచన చేయాలన్నారు. గ్రామ, వార్డు సభల్లో యువకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అందరూ పాల్గొనాలని ఆయన అన్నారు. జలధార – జలహారతి యాప్ లో చేపట్టిన పనులను నమోదు చేసి వాటికి అనుమతులు పొందటం జరుగుతుందన్నారు. దీన్ని రెండు భాగాలుగా చెప్పటం జరుగుతుందన్నారు. మొదటి భాగంలో అందుబాటులో ఉన్న పథకాల ద్వారా అనుమతులు, రెండవ భాగంలో ఎక్కువ ఖర్చుతో కూడిన పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. దీనికి సమగ్రమైన పనులను తయారు చేస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో నీటి భద్రత గురించి మంచి పనులు చేసిన వారు వారి వివరాలను మెయిల్ ద్వారా కానీ వాట్సప్ ద్వారా కానీ తెలిపిన యెడల అటువంటి వారికి 100 రోజులు తర్వాత జిల్లా స్థాయిలో గుర్తింపు, ధృవీకరణ పత్రాలు అందజేయబడతాయని ఆయన తెలిపారు. సమాచార శాఖ ద్వారా జిమెయిల్ ఐడి మరియు ఫోన్ నెంబర్ ను త్వరలో తెలియజేస్తామని ఆయన చెప్పారు. మంచి నీటిని అందరూ సంరక్షించుకొని, నీటి భద్రతపై దృష్టి పెట్టి నీటిని వృధా చేయకుండా తగు జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు.

# బాధితులకు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల అందించిన అర్బన్ సీఐ రమేష్



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 16: చిలకలూరిపేట: పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ సందర్భాల్లో పోయిన 10 మొబైల్ ఫోన్లను పోలీసులు రికవరీ చేశారు. సాంకేతిక పరిజ్ఞానంతో వీటిని ట్రేస్ చేసిన పోలీసులు, శనివారం నాడు చిలకలూరిపేట అర్బన్ సి.ఐ పి. రమేష్ చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని లేదా సి ఈ ఐ ఆర్ పోర్టల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. తమ ఫోన్లు తిరిగి రావడంతో బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పల్నాడు జిల్లా అభివృద్ధిపై కలెక్టర్ కృతిక శుక్లా తో నరసరావుపేట ఎమ్మెల్యే భేటీ



నరసరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 16: నరసరావుపేట శాసనసభ్యులు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గంలోని పలు కీలక సమస్యలు మరియు అభివృద్ధి పనులపై చర్చించారు.

ప్రధానంగా చర్చించిన అంశాలు:

కమ్యూనిటీ హాళ్ల కేటాయింపు: నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టి మరియు బీసీ వర్గాల సామాజిక అవసరాల కోసం ప్రత్యేకంగా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని కోరడం జరిగింది. పార్టీ కార్యాలయం: పార్టీ కార్యకలాపాల నిర్వహణ నిమిత్తం తగిన స్థలాన్ని కేటాయించాలని విన్నవించారు. గ్రంథాలయ ఆధునీకరణ: 5వ వార్డులోని గ్రంథాలయాన్ని అన్ని సౌకర్యాలతో అప్‌గ్రేడ్ చేసి, విద్యార్థులకు, నిరుద్యోగులకు మరింత చేరువ చేయాలని కలెక్టర్ ని కోరారు. కళాకారులకు భృతి: చారిత్రాత్మక కోటప్పకొండ క్షేత్రం వద్ద తోలుబొమ్మలాటలు ప్రదర్శించి, మన సంస్కృతిని కాపాడుతున్న కళాకారులకు కోటప్పకొండ దేవస్థానం నుండి ప్రత్యేక నిధులు/విధులు మంజూరు చేసి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. నరసరావుపేట నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి మరియు ప్రతి సామాజిక వర్గానికి న్యాయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాంఅన్నారు.

# స్వీయ జనగణనను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

## ఏప్రిల్ 16 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో 33 ప్రశ్నలు నమోదు చేసుకోవాలి

## స్వీయ జనగణనలో పాల్గొనాలని పిలుపు





నరసరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 16: ప్రతి ఒక్కరు స్వీయ జనగణనలో పాల్గొనాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం గుంటూరు రోడ్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే స్వీయ జనగణన నమోదు చేసి ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 2027 జనగణన (సెన్సస్) తొలి దశ గృహ గణన (హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్) ప్రక్రియ డిజిటల్ రూపంలో మొదలైంది. ఆంధ్రప్రదేశ్‌లో స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) సౌకర్యం ఈనెల 16 నుంచి 30 వరకు అందుబాటులో ఉంది. ప్రజలు పోర్టల్ ద్వారా మొబైల్ లేదా ల్యాప్‌టాప్‌లో స్వయంగా కుటుంబ వివరాలు నమోదు చేసుకోవచ్చు. ఇది దేశంలో తొలిసారి జరుగుతున్న పూర్తి డిజిటల్ జనగణన కార్యక్రమం. గురువారం గుంటూరు రోడ్‌లోని నరసరావుపేట ఎమ్మెల్యే కార్యాలయం వద్ద రెవెన్యూ సిబ్బంది సమక్షంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తన మొబైల్ ఫోన్‌లో స్వయంగా జనగణన వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ జనగణనలో పాల్గొనాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, విద్యావంతులు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల ద్వారా సులభంగా వివరాలు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇది ఖచ్చితమైన డేటా సేకరణకు ఉపయోగపడుతుందని వివరించారు.

జనగణనలో ఎన్ని ప్రశ్నలు? అవి ఏమిటి?

జనగణన 2027 తొలి దశలో మొత్తం 33 ప్రశ్నలు ఉంటాయి. ఇవి భవనాల వివరాలు, ఇళ్ల నిర్మాణం, కుటుంబ సభ్యుల సంఖ్య, మౌలిక సౌకర్యాలు (నీరు, విద్యుత్, టాయిలెట్, వంట), ఆస్తులు (టీవీ, ఇంటర్నెట్, వాహనాలు) వంటి అంశాలపై దృష్టి సారిస్తాయి. ఇవి గృహాల సామాజిక,ఆర్థిక స్థితిని అంచనా వేయడానికి ఉపయోగపడతాయి.

పూర్తి జాబితా

1. భవనం సంఖ్య (మున్సిపల్ లేదా స్థానిక అధికారం లేదా సెన్సస్ నంబర్). 2. సెన్సస్ ఇంటి సంఖ్య. 3. సెన్సస్ ఇంటి అంతస్తు ప్రధాన పదార్థం. 4. సెన్సస్ ఇంటి గోడల ప్రధాన పదార్థం.

5. సెన్సస్ ఇంటి పైకప్పు ప్రధాన పదార్థం.

6. సెన్సస్ ఇంటి ఉపయోగం. 7. సెన్సస్ ఇంటి స్థితి. 8. కుటుంబం సంఖ్య.

9. కుటుంబంలో సాధారణంగా నివసించే వ్యక్తుల మొత్తం సంఖ్య. 10. కుటుంబ అధిపతి పేరు. 11. కుటుంబ అధిపతి లింగం. 12. కుటుంబ అధిపతి ఎస్సి/ఎస్‌టి/ఇతరుల్లో ఏది. 13. సెన్సస్ ఇంటి యాజమాన్య స్థితి. 14. కుటుంబం వద్ద ఉన్న వసతి గదుల సంఖ్య. 15. కుటుంబంలో నివసించే వివాహిత జంటల సంఖ్య. 16. తాగునీటి ప్రధాన మూలం. 17. తాగునీటి మూలం అందుబాటు. 18. విద్యుత్ ప్రధాన మూలం. 19. టాయిలెట్ అందుబాటు.

20. టాయిలెట్ రకం. 21. వ్యర్థ నీటి నిష్కాసనం. 22. స్నాన సౌకర్యాల అందుబాటు. 23. వంటగది మరియు ఎల్‌పిజి/పిఎన్‌జి కనెక్షన్ అందుబాటు.

24. వంటకు ఉపయోగించే ప్రధాన ఇంధనం. 25. రేడియో/ట్రాన్సిస్టర్.

26. టెలివిజన్. 27. ఇంటర్నెట్ అందుబాటు. 28. ల్యాప్‌టాప్/కంప్యూటర్. 29. టెలిఫోన్/మొబైల్ ఫోన్/స్మార్ట్‌ఫోన్. 30. సైకిల్/స్కూటర్/మోటార్ సైకిల్/మోపెడ్. 31. కారు/జీప్/వ్యాన్. 32. కుటుంబంలో ప్రధానంగా తినే ధాన్యం. 33. మొబైల్ నంబర్ (సెన్సస్ సంబంధిత కమ్యూనికేషన్ కోసం మాత్రమే). ఈ ప్రశ్నలన్నీ నమోదు చేసిన తర్వాత పోర్టల్‌లో సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఐడీ వస్తుంది. మే 1 నుంచి 30 వరకు ఇంటికి వచ్చే గణకులు దీన్ని ధృవీకరించి డేటా అప్‌లోడ్ చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ దశలో సుమారు 1.08 లక్షల ఎన్యూమరేటర్లను నియమించారు.

ఎలా నమోదు చేసుకోవాలి?

se.census.gov.in పోర్టల్‌కు వెళ్లి మొబైల్ నంబర్‌తో లాగిన్ అవ్వాలి.

- ఓటీపీ ధృవీకరించి, ఇంటి స్థానం మ్యాప్‌లో గుర్తించాలి.
- 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి సబ్‌మిట్ చేయాలి.
- 15–20 నిమిషాల్లో పూర్తి చేయవచ్చు. 16 భాషల్లో అందుబాటు.

ప్రభుత్వం ఈ డేటాను గోప్యంగా ఉంచి, అభివృద్ధి ప్రణాళికలు, పథకాలు రూపొందించడానికి ఉపయోగిస్తుందని తెలిపింది. ప్రజలంతా ఈ స్వీయ గణనలో భాగస్వాములై, ఖచ్చితమైన జనాభా లెక్కలకు అధికారులకు సహకరించాలని కోరారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

## ఉత్తమ ఫలితాలు సాధించిన విట్ జూనియర్ కాలేజీ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 16: ఉత్తమ ఫలితాలు సాధించిన విట్ జూనియర్ కాలేజీ విద్యార్థులను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అభినందించారు. గురువారం గుంటూరు రోడ్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఈ అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. 2026 ఇంటర్మీడియట్ ఫలితాల్లో విట్ జూనియర్ కాలేజీ మరోసారి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. సిలబస్ మార్పులు, పరీక్షా ప్యాటర్న్ మార్పులు వంటి సవాళ్ల మధ్య కూడా విద్యార్థులను సమర్థవంతంగా తీర్చిదిద్ది జిల్లా టాప్ ఫలితాలు సాధించడం విశేషం అన్నారు. జూనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 467/470 మార్కులతో ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. అలాగే బైపీసీ విభాగంలో 451/455 మార్కులతో జిల్లా ప్రథమ స్థానం, అలాగే 450/455 మార్కులతో అనేక మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారు అన్నారు . – ఎంపీసీలో 466 మార్కులు సాధించిన 5 మంది విద్యార్థులు, బైపీసీలో 450కి పైగా మార్కులు సాధించిన మరో విద్యార్థి అద్భుత ఫలితాలు సాధించారు అన్నారు అలాగే .సీనియర్ ఇంటర్ ఫలితాలలో కూడా ఎంపీసీ విభాగంలో 991/1000 మార్కులతో ఒక విద్యార్థి జిల్లా ప్రథమ స్థానం సాధించగా, 990 మార్కులతో నలుగురు విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. – బైపీసీ విభాగంలో కూడా 990 మార్కులతో జిల్లా ప్రథమ స్థానం సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సాంబశివరావు, డి. శ్రీనివాసరావు, రంగారావు, కాలేజీ ప్రిన్సిపాల్ శివాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

## శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి





పెన్ పవర్ కారంపూడి ఏప్రిల్ 16:-- ప్రజల సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం కారంపూడి తాహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజలు నుంచి సమస్యలపై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై అధికారులు స్పందించకుంటేనే.., ప్రజలు ఎమ్మెల్యే వద్దకు వచ్చి సమస్యలు చెప్పుకుంటారని చెప్పారు. ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఎట్టిపరిస్థితిల్లో ఉపేక్షించమని సూచించారు. ఈ ప్రజాదర్బార్ లో దాదాపు 60 అర్జీలు వివిధ సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యేకు అర్జీల రూపంలో అందించగా... వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్నాడును పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దుతాం : జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



నరసరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 16: జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా పర్యాటక అభివృద్ధి సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. నాగార్జునసాగర్, కొండవీడు, అమరావతి, కోటప్పకొండ వంటి ప్రాంతాల్లో చేపట్టిన పనులను వేగవంతం చేయాలన్నారు. ముఖ్యంగా నాగార్జునసాగర్ హరిత రిసార్ట్స్ పునరుద్ధరణ, శ్రీశైలం బోటింగ్ సేవలను త్వరగా ప్రారంభించాలని సూచించారు. అమరావతి ధ్యాన బుద్ధ విగ్రహం వద్ద సౌండ్ అండ్ లైట్ షో మరమ్మత్తులు, కాలాచక్ర మ్యూజియం పునరుద్ధరణకు నిధులు సమీకరించాలని ఆదేశించారు. కొండవీడు ఘాట్ రోడ్డులో పర్యాటక వసతులు, నైట్ టెంట్స్ ఆపరేషన్ కొనసాగించాలని, ఎత్తిపోతల వద్ద జిప్‌లైన్ ప్రాజెక్టును గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ అన్ని చోట్లా శానిటరీ కాంప్లెక్సులు నిర్మించాలని, యాత్రా కేంద్రాల్లో హోమ్‌స్టేలను అభివృద్ధి చేసి స్థానికులకు ఉపాధి కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో బాలకృష్ణ, పర్యాటక శాఖ అధికారి నాయుడమ్మ, ఏపీటీడీసీ అధికారులు మరియు వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంతెన వెంకటరాజు సేవలు చిరస్మరణీయం : బాపట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు గంటా అంజిబాబు.

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 16: బాపట్లలో జరిగిన మంతెన వెంకటరాజు 58వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటా అంజిబాబు పార్టీ శ్రేణులు తో పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మంతెన వెంకటరాజు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన అరుదైన నాయకుడని కొనియాడారు. రాజకీయాలను ప్రజల సంక్షేమానికి వేదికగా మలచి, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన గొప్ప వ్యక్తిత్వం వెంకటరాజు దని తెలిపారు. ఆయన చూపిన నిబద్ధత, నిజాయితీ, సేవాభావం నేటి నాయకులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. బాపట్ల ప్రాంత అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి, ప్రజలతో కలిసి మెలిసి పనిచేసిన తీరు ఎప్పటికీ గుర్తుండిపోతుందని గంటా అన్నారు. అలాంటి మహనీయుని స్మారకార్థం విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయం అని, యువత ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అనంతవర్మ రాజు, తెలుగుదేశం పార్టీ నాయకుడు తాతా జయప్రకాశ్, బాపట్ల జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ తదితర రాజకీయ పార్టీ నాయకులు,



బాపట్ల నియోజకవర్గం లో పెద్ద ఎత్తున రాజులు, అభిమానులు పాల్గొని వెంకటరాజు కి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

# ఇంటర్మీడియట్ 2026 పబ్లిక్ పరీక్షల ఫలితాలలో ఏవీఎస్ విజయకేతనం.



భట్టిప్రోలు పెన్ పవర్, ఏప్రిల్, 16: స్థానిక మాటూరు రామారావు ఆదర్శ విద్యా సమితి జూనియర్ కళాశాల విద్యార్థులు 2026 ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలలో విజయకేతనం ఎగురవేసి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ షణ్ముఖ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్ నందు 16 మంది హాజరు కాగా 15 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. 10 మందికి 400 పైగా మార్కుల నుసాధించటంజరిగిందన్నారు. మొదటి సంవత్సరం ప్రథమ స్థానంలో 456/470 కె.ఆశా రాణి, ద్వితీయ స్థానం 454/470 ఏ.సుధ శ్రీ తృతీయ స్థానం 451/470 ఎండి హర్షద్ లు మార్కులు సాధించాలన్నారు అలాగే ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూప్లో కుంచె దేవ హర్షిణి 904/1000 మార్కులను సాధించింది కాలేజీ టాపర్గా నిలిచిందని షణ్ముఖ శ్రీనివాస్ తెలిపారు.

# వెట్టి చాకిరి నుండి విముక్తి

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 16: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాపట్ల ఆర్డీవో గ్లోరియ ఈరోజు చెరుకుపల్లి మండలం రాజోలు గ్రామం ఎస్టీ యానాది కులమునకు చెంది ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులను ఈరోజు వెట్టిచాకిరి నుంచి విముక్తి చేసి విడుదల పత్రములను ఇచ్చారు. గత ఐదు సంవత్సరములుగా కర్లపాలెం మండలం దుండివారిపాలెం లో మరుప్రోలు సురేష్ రెడ్డి అనే రైతు పొలంలో కూలీ పనుల నిమిత్తం తీసుకురాబడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నటువంటి నలుగురు ఎస్టీ యానాదులను వెట్టిచాకిరి నుండి బయటకి తీసుకురావడం గమనార్హం. ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియా మాట్లాడుతూ వెట్టి చాకిరి నిర్మూలన చట్టం 1976 ప్రకారం ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడితే వారికి జరిమానా మరియు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. గౌరవంగా జీవించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని ఎటువంటి ఇబ్బంది పడకుండా అధికారులకు తెలియజేయాలని చెప్పారు. ఈ విషయం వెలుగులోకి రావడానికి కృషి చేసినటువంటి షాడోస్ మరియు సిఫార్డ్ సంస్థల ప్రతినిధులు రాజా సాల్మన్,కిషోర్లను ఆర్డీవో గ్లోరియా అభినందించారు. ప్రభుత్వ పరంగా వారికి రావాల్సిన పథకాలు గాని





పరిహారాలు గాని వారికి కలెక్టర్ గారి ద్వారా మంజూరు చేయబడతాయని గ్లోరియా తెలిపారు.

# మండల వ్యాప్తంగా ఆగిపోయిన అంగనవాడి భవనాలు తిరిగి నిర్మించాలి

## త్రీ ఫేస్ కరెంటు మంజూరు చేయాలి

## కలెక్టర్ గారికి వినతి పత్రం అందించిన కణితి మధు

ఎటాపాక పెన్ పవర్, ఏప్రిల్, 16: తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి ఎటపాక మండల వ్యాప్తంగా ఆగిపోయిన అంగన్వాడీ భవనాలు తిరిగి నిర్మించాలని అలాగే త్రీ ఫేస్ విద్యుత్ రైతులకు నూతన లైన్లు మంజూరు చేయాలని చింతూరులో ఐటీడీఏలో నిర్వహించిన కలెక్టర్ గ్రీవెన్స్ లో వినతి పత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమం ఉద్దేశించుతూ కనితి మధు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అక్క అంగన్వాడి 12 భవనాలు గత కొన్ని ఏళ్ల నుంచి నిర్మాణ దశలోనే ఆగిపోయాయని పక్క భవనాలు లేక అంగన్వాడి సిబ్బంది మరియు అంగనవాడి లో చదువుకునే చిన్న పిల్లలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని




త్వరగా పక్కా భవనాలు తిరిగి మరల వాటినీ నిర్మించి ఇవ్వాలని మరియు రైతులకు త్రీ ఫేస్ కరెంటు మంజూరు చేయాలని రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని కలెక్టర్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది కణితి మధు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెల్లం సత్యం , కురుసశీ ముత్తులు, మడివి జస్వంత్ తదితరులు పాల్గొన్నారు

# కందుకూరు పట్టణంలో 2వ రోజు ఎమ్మెల్యే క్షేత్రస్థాయి పర్యటన





కందుకూరు పలనాడు జ్యోతి ఏప్రిల్ 16:- పట్టణంలోని 13వ వార్డు బండపాలెం, రామ్ నగర్, ఆనందపురం రోడ్డు... 14వ వార్డు శ్రీనగర్ కాలనీ... 16వ వార్డు అజ్మల్ హుస్సేన్ హాస్పిటల్, ముళ్ళపాలెం ప్రాంతాల్లో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ఉదయం పర్యటించారు. మున్సిపల్ కమిషనర్ అనూష, పార్టీ నేతలతో కలిసి ఆయా వార్డుల్లో ప్రతిరోడ్డు, ప్రతి కాలువను నిశితంగా పరిశీలించారు. కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండడం, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోవడం, కాలువలపై ఆక్రమణలు, మరికొన్నిచోట్ల కాలువలు పూడిపోవడాన్ని ఎమ్మెల్యే గమనించి... అధికారులపై మండిపడ్డారు. ఉద్యోగాలు ఇలాగేనా చేసేది ? ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా ? ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తున్నప్పుడు, సౌకర్యాలు కల్పించాలి కదా ! అంటూ క్లాస్ తీసుకున్నారు. ఎమ్మెల్యే స్థానికులతో మాట్లాడుతున్న సందర్భాల్లో... పారిశుద్ధ్య సిబ్బంది పనితీరు సరిగా లేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని కాలువలు నెలకొకసారి కూడా శుభ్రం చేయడం లేదన్నారు. దీంతో స్థానికుల ఎదుటే, అధికారులను ఎమ్మెల్యే నిలదీశారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి, కనీసం 10 రోజులకు ఒకసారి ప్రతి కాలువ శుభ్రం చేయాలని సూచించారు. పలుచోట్ల కాలువలపై మెట్లు, బంకులు, ఇతర నిర్మాణాలను గమనించిన నాగేశ్వరరావు... వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఒకవైపు కాలువలు ఆక్రమించడమే కాకుండా, వ్యర్థాలన్నీ అందులో పారబోస్తే ఎలా ? మున్సిపాలిటీ సుందరంగా ఉండాలంటే మీరందరూ తప్పక సహకరించాలి... అని ఆక్రమణదారులను ఎమ్మెల్యే సున్నితంగా మందలించారు. 16వ వార్డు అజ్మల్ హుస్సేన్ హాస్పిటల్, ముళ్లపాలెం, సిపాయిపాలెం ప్రాంతాల్లో చాలా ఏళ్ల క్రితం నిర్మించిన సైడ్ కాలువలు, ప్రస్తుతం శిథిలావస్థకు చేరాయి. పైగా ఇటుకలతో నిర్మాణం వల్ల చాలా చోట్ల దెబ్బతిని మురికి నీరు నిల్వ ఉంటుంది. రోడ్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్నాయి. వీటన్నిటిని పరిశీలించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు... వాటి స్థానంలో కొత్తవి నిర్మించేందుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ ను ఆదేశించారు. పట్టణం టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, వార్డు అధ్యక్షులు ఖలీల్, యల్లంటి మాల్యాద్రి, మోసంగి ప్రసాద్, పరిటాల రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జి వడ్డెళ్ళ రవిచంద్ర, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు ఉప్పుటూరి శ్రీను, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, పార్టీ నేతలు పులి నాగరాజు, తలతోటి మస్తాన్, కోటపూరి శ్రీను, జక్కుల రవీంద్ర, శ్రావణ్, బాషా, అబ్దుల్లా, సుభాని, షకీల్, మునాఫ్, కాకుమాని మాల్యాద్రి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్య భాగ్యం

## 23 వరకు పోషణ్ పక్వాడా పక్షోత్సవాలు

## గర్భిణులు, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ

## ప్రధానంగా పౌష్టికాహారంపై దృష్టి

## ఆట పాటలతో అవగాహన కార్యక్రమాలు




ఎటపాక పెన్ పవర్, ఏప్రిల్, 16: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వేసవిలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య భాగ్యం కల్పించడమే పోషణ పక్వాడా లక్ష్యమని అందుకే దేశవ్యాప్తంగా పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఐడిపివో అరుణ సూచించారు. ఎటపాక మండలం నందిగామ అంగన్వాడీ కేంద్రంలో ఐడిపివో అరుణ ఆదేశాల మేరకు ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు పావని ఆధ్వర్యంలో పోషణ పక్వడా కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ ఈనెల 9న ప్రారంభమైన ఈ కార్యక్రమాలు 23 వరకు కొనసాగుతాయని, చిన్నారుల పౌష్టి కాహారంపై ప్రత్యేక శ్రద్ధను వహిస్తూ అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో ఇంటింటికీ వివరించనున్నట్టు తెలిపారు. ప్రభుత్వం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలోని అన్నీ అంగన్‌వాడీ కేంద్రా ల్లో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు పలు సూచనలు అంగన్‌వాడీ కేంద్రంగా అందివ్వనున్నారన్నారు. మహిళలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, విశ్రాంతి నియమాలు, ఇతర అంశాలను విశదీకరించారు. బాలింతలకు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహార పదార్థాలు, వివిధ ఆట వస్తువులతో పిల్లలకు అవగాహన కల్పించారు. చిన్నా రులు శారీరక, మానసిక ఇబ్బందులు లేకుండా ఎదిగేందుకు వారికి అవసరమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఏడాది వయస్సు దాటిన నుంచి చిన్నారులకు ఎటువంటి పౌష్టికాహారం అందించాలని, టీకాలు, ఇతర ఆరోగ్య సంరక్షణ చర్యలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్యాకెట్లలో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించవద్దన్నారు. తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు వంటివి ఎక్కువగా తీసుకోవాలని, జంక్ ఫుడ్‌తో అధిక బరువు, మధుమేహశీ, రక్తపోటు, మూత్రపిండాల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని, ప్రధానంగా జంక్‌ఫుడ్ బదులుగా మిల్లెట్ (తృణధాన్యాలు)తో కూడిన ఆహారం ఆరోగ్యానికి మంచిదన్నారు. పిల్లలకు వ్యాయామంతో పాటు ఆటలు అలవాటు చేయాలన్నారు. సెల్ ఫోన్ లకు అలవాటు చేయడం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని గుర్తు చేశారు. అనంతరం పౌష్టికాహారం తయారు చేసే విధానం వివరిస్తూ అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, గ్రామస్తులతో మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేటలో అదుపుతప్పిన కారు గుడిసెలోకి దూసుకెళ్లిన వైనం




చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 16: చిలకలూరిపేట: పట్టణంలోని నరసరావుపేట సెంటర్ వద్ద గురువారం ఒక కారు బీభత్సం సృష్టించింది. నరసరావుపేట వైపు వెళుతున్న తెలంగాణ రిజిస్ట్రేషన్ కలిగిన కారు ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఒక గుడిసెలోకి దూసుకుపోయింది. ప్రమాద సమయంలో గుడిసెలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రాణాపాయం తప్పింది. కారులో ముగ్గురు యువకులు, ఒక మహిళ ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు కేకలు వేయడంతో, కారులో ఉన్న వారు వాహనాన్ని అక్కడే వదిలేసి పరారయ్యారు.

# ఉప్పరపాలెంలో జూదం గుట్టు రట్టు -- నగదు స్వాధీనం, 8 మంది అరెస్ట్



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 16: ఎడ్లపాడు: మండలంలోని ఉప్పరపాలెం గ్రామ పరిధిలోని వ్యవసాయ పొలాల్లో జరుగుతున్న జూద కార్యకలాపాలపై విశ్వసనీయ సమాచారం అందిన మేరకు ఎడ్లపాడు పోలీసులు దాడి నిర్వహించారు. దాడి సందర్భంగా జూదంలో పాల్గొంటున్న 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి మొత్తం రూ.3,800/- నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సందర్భంగా సబ్ ఇన్‌స్పెక్టర్ శివరామకృష్ణ జూదం వంటి అక్రమ కార్యకలాపాలలో పాల్గొనకుండా ఉండాలని సూచించారు. గ్రామాలలో శాంతి భద్రతలను భంగం కలిగించే చర్యలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.

# చొప్పెల్లలో వాడి వేడిగా గ్రామ సభ

ఆలమూరు (కోనసీమ) : పెన్ పవర్, ఏప్రిల్, 16: మండలంలోని చొప్పెల్ల పంచాయతీ వద్ద గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో ఏ.రాజు అధ్యక్షతన గురువారం గ్రామసభ వాడి వేడిగా జరిగింది. ఈ సభకు గ్రామస్తులు అధిక సంఖ్యలో రావడం సమస్యలు లేవనెత్తడం విశేషం. ఇందులో ముఖ్యంగా ఇటీవల గ్రామ పంచాయతీ పరిధిలో రెండు తారు, మెటల్ మిక్సింగ్ యూనిట్లు నెలకొల్పుతున్నట్లు వాటిని తక్షణమే నిలుపుదల చేయాలని ఇప్పటికే ఫిర్యాదు చేశామన్నారు. అయినా అవి నిర్మాణం జరుగుతున్నాయని, వాటిని నిర్మిస్తే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, గ్రామస్తులు వాటిని వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో రాజు మాట్లాడుతూ తారు, మెటల్ మిక్సింగ్ యూనిట్లకు ఎటువంటి అనుమతులు లేవన్నారు. వాటిని నిర్మించవద్దని సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే వాటిని నిర్మిస్తే అధికార యంత్రాంగం చూస్తూ ఊరుకోదని అడ్డుకుంటామని ఆయన హామీ ఇవ్వడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే గ్రామ పరిశుభ్రత కోసం మీరంతా పారిశుద్ధ్య నిర్వహణకు తప్పకుండా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామంలో చెత్త సేకరణకు సమయానికి పారిశుద్ధ్య కార్మికులు రావడం లేదని గ్రామస్తులు తెలప తెలిపారు. ఇంతవరకు పారిశుద్ధ్య కార్మికుల కొరత కారణంగా వారానికి ఒక్కరోజు మాత్రమే వెళ్లడం జరిగిందని కార్యదర్శి తెలిపారు.

# కూటమి పాలనలో రైతులకు కష్టాలు కాకాణి





నెల్లూరు పెన్ పవర్ ఏప్రిల్ 16. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం, తోటపల్లి గూడూరు మండలం, వరిగొండ గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి కూటమి పాలనలో రైతులు అన్ని విధాల, అష్ట కష్టాల పాలవుతున్నారు రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేక, అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు రైతులు ఆరుగాలం శ్రమించి, పండించిన ధాన్యం దళారుల పాలయిందిలి కూటమి నేతలు మాత్రం రైతులు తమకు గిట్టుబాటు ధర లేదని వెళ్లడిస్తే , పుట్టి (850 కేజీలు) 50 వేలుకు అమ్మాలా, అని ఎగతాళిగా మాట్లాడుతున్నారంటూ కాకాణి ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన రైతులు ఇటీవల మృతి చెందిన వైఎస్ ఆర్ సీపీ యువ నేత సుమన్ రెడ్డి మాతృ మూర్తి సుజాతమ్మ తూపిలి శ్రీధర్ రెడ్డి ల చిత్ర పటాల కు నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన కాకాణి

# పలమనేరులో బుల్లెట్ ట్రైన్ నిలుపుదలకై నేడే మహా ర్యాలీ

పలమనేరు,పెన్ పవర్, ఏప్రిల్ 16, పలమనేరు ప్రాంత ఉజ్వల భవిష్యత్తును కాంక్షిస్తూ,చెన్నై – బెంగళూరు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో పలమనేరును విడదీయలేని భాగంగా మార్చాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పట్టణంలో భారీ ఎత్తున 'బుల్లెట్ ట్రైన్ సాధన మహా ర్యాలీ' నిర్వహించనున్నారు. పలమనేరు పరిరక్షణ సమితి నేతృత్వంలో జరగనున్న ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు వేలాదిగా తరలిరావాలని సమితి నాయకులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎన్జీఓ హోంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ర్యాలీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా పిపిఎస్ అధ్యక్షులు టి.ఎల్. నరసింహులు,ప్రధాన కార్యదర్శి వి. నారాయణ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హై-స్పీడ్ రైలు కారిడార్‌లో పలమనేరు వంటి కీలక రెవెన్యూ డివిజన్‌ను విస్మరించడం ప్రాంతీయ వివక్షేనని మండిపడ్డారు. రామాపురం – కోలార్ మధ్య 80 కిలోమీటర్ల దూరం ఉన్నప్పటికీ, వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన పలమనేరులో స్టాప్ ఇవ్వకపోవడం వల్ల ఇక్కడి విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, రైతులు మరియు పారిశ్రామికవేత్తలు గొప్ప అవకాశాన్ని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.జపాన్ వంటి దేశాల్లో ప్రతి 30 కిలోమీటర్లకు ఒక స్టేషన్ ఉంటుందని, అదే సూత్రాన్ని ఇక్కడ కూడా పాటించి పలమనేరుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

అందరూ కదలాలి..

శుక్రవారం ఉదయం 9:30 గంటలకు మిట్టపైన గల ఎన్జీఓ హోం నుండి



ప్రారంభమయ్యే ఈ ర్యాలీ జవిలి వీధి, బజార్ వీధి,గంగమ్మ గుడివీధి మీదుగా సాగి నెహ్రూ విగ్రహం సర్కిల్ వద్ద బహిరంగ సభతో ముగుస్తుంది.ఈ పోరాటంలో రైతులు, మహిళా సంఘాలు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, వైద్యులు, ఉపాధ్యాయులు, కార్మికులు,విద్యార్థులు మరియు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములు కావాలని కోరారు. పలమనేరు గళాన్ని ఢిల్లీ,అమరావతి పాలకులకు వినిపించేలా ఈ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పీపీఎస్ నాయకులు విజయకుమార్ రెడ్డి, పొన్ముడి,వెంకట్,రెడ్డెప్ప నాయుడు,రామచంద్ర, జీలుభాయ్,శ్రీపురం సీతారామయ్య, విజయకుమార్,నిసార్, సురేంద్ర,సాంబయ్య, జగన్నాథం,శేఖర్, వెంకటేశ్వర్లు,మురళి తదితరులు పాల్గొన్నారు.


# అద్దెపల్లిలో ఫేస్--5 రీ- సర్వే ప్రారంభం.





భట్టిప్రోలు పెన్ పవర్, ఏప్రిల్ 16, మండల కేంద్రమైన భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో ఫేస్-5 క్రింద మొదలైన భూ సమగ్ర సర్వే గురువారం ప్రారంభమైంది. అద్దేపల్లి రెవెన్యూ పరిధిలో 3700 యకరాలకు గాను భూ సమగ్ర సర్వే పనులను రాష్ట్ర టిడిపి కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు సర్వేయర్లు నిర్దేశించిన రోజువారీ షెడ్యూల్ ప్రకారం సర్వే నెంబర్ల తో రైతులు పాల్గొనాలని ఆయన కోరారు. సమగ్ర సర్వే ఎప్పటినుంచో రైతుల పడుతున్న సర్వే నెంబర్ల తికమకలు, సరిహద్దు వివాదాలు లేకుండా సర్దుబాటు జరుగుతుందన్నారు. వీఆర్వో,గ్రామ సర్వేయర్లు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం ఎన్ని సర్వే నెంబర్లు చేస్తున్న విషయాన్ని ఎప్పటికప్పుడు వాట్సాప్ ద్వారా రైతులకు తెలియపరచడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు సాగునీటి వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు డొక్కు శ్రీనివాసరావు, రైతులు డొక్కు పెద్ద శ్రీనివాసరావు,కుంచే వెంకటేశ్వరరావు,యర్రంశెట్టి రాంబాబు, తూనుగుంట్ల సురేష్, బండ్రెడ్డి గిరి,వీఆర్వో ఎం లక్ష్మి,సర్వేయర్లు గోపిశెట్టి చంద్రశేఖర్ కె వెంకట్ ఉమామహేశ్వరరావు, వీఆర్వోలు,విఆర్ఏలు పాల్గొన్నారు.




## గ్రంథాలయం కి అన్ని వసతులు సమకూరుస్తాం మేకపాటి శాంతి కుమారి



నెల్లూరు పెన్ పవర్ ఏప్రిల్ 16. చైర్ పర్సన్ తండ్రి జ్ఞాపకార్ధంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం కి రిఫ్రిజిరేటర్ ఎండలు తీవ్రత ఎక్కువ ఉండడంతో గ్రంథాలయ పాఠకులకు, కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారి తండ్రిగారైన శ్రీ స్వయంపాకుల గోపాలకృష్ణయ్య జ్ఞాపకార్ధంగా గ్రంథాలయానికి రిఫ్రిజిరేటర్ అందజేశారు. గ్రంథాలయానికి అన్ని వసతులు సమకూర్చేలా కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారి అన్నారు.

## స్థల వివాదం -- బంధువును చంపిన యువకుడు

తిరుపతి:అడపారెడ్డిపల్లిలో గురువారం దారుణహత్య జరిగింది. తిరుపతి రూరల్ మండలం దుర్గ సముద్రం పంచాయతీ అడపా రెడ్డిపల్లి లో రాహుల్ రెడ్డి అనే యువకుడు తన బంధువైన అమర్నాథరెడ్డి (45) అనే వ్యక్తిని దారుణ హత్య చేశాడు.

# ప్రతి స్త్రీ పోషకాహార లోపాన్ని అధికమించాలి "సిడిపిఓ జ్యోతి కిరణ్"




సూళ్లూరుపేట, పెన్ పవర్, ఏప్రిల్ 16 దేశంలో ప్రతి స్త్రీ గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం వరకు ఏ ఒక్కరూ పోషకాహార లోపానికి గురికాకుండా, సమతుల్య ఆహారం తీసుకొని, పోషకాహార లోపాన్ని అధికమించాలని సూళ్లూరుపేట సిడిపిఓ జ్యోతి కిరణ్ సూచించారు. గురువారం కేంద్ర– రాష్ట్ర ప్రభుత్వాల అంగన్వాడి కేంద్రాలలో పోషణ్ పక్వాడ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా దొరవారి సత్రం మండల పరిధిలోని గొల్లపాలెం, కట్టువపల్లి, మేలనాలత్తూరు అంగన్వాడి కేంద్రాలలో గురువారం పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి గర్భిణీ, బాలింతలు, 0–6 ఏళ్ల లోపు చిన్నారులు పోషకాహార లోపానికి గురి కాకుండా సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని చెప్పారు. రక్తహీనత అధికమించడానికి ఐరన్ కలిగిన ఆకుకూరలు తరచూ తీసుకోవాలని తెలియజేశారు. పిల్లలలో ఎదుగుదల, మానసిక పరిపక్వత, మెదడు అభివృద్ధి చెందాలంటే వారికి అవసరమైన కేలరీల శక్తి గల ద్రవ, ఘన పోషకాహారాన్ని దినసరి ఆహారంలో ఉండేలా చూడాలని చెప్పారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ పోషకాహార లోపాన్ని అధిగమించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అంకమ్మ, ఆరోగ్య సిబ్బంది చెంగమ్మ, వజ్రమ్మ, టాటా ట్రస్ట్ కోఆర్డినేటర్ అరుణ అంగన్వాడీ కార్యకర్తలు హైమావతి, షాహిద, వజ్రమ్మ, గర్భవతి, బాలింతలు పాల్గొన్నారు.

# ఆదాల ప్రభాకర్ రెడ్డి ని శాలువతో సత్కరించిన వైసీపీ మహిళ నాయకురాలు



నెల్లూరు రూరల్ (పలనాడు జ్యోతి) ఏప్రిల్ 16 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి ని మరియు నెల్లూరు నగర పరిశీలకులు కొండ్రేడ్డి రంగారెడ్డి ని కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కారించి పుష్పగుచ్చం అందజేసిన వై.యస్. ఆర్. సీపీ మహిళ నాయకురాలు కల్లూరు లక్ష్మి రెడ్డి ప్రభు ప్రసన్న కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎండాకాలం దృశ్య అధికారులు తాగునీటి సమస్య లేకుండా చూడాలి... దిండి పంచాయితీ స్పెషల్ అధికారి సిహెచ్ విజయ రాజు..




నిజాంపట్నం:–ఏప్రిల్ 16, (పలనాడు జ్యోతి): వేసవిలో మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని దిండి గ్రామ స్పెషలాఫీసర్ మరియు మండల వ్యవసాయ అధికారి సిహెచ్ విజయ రాజు తెలిపారు.. స్వామిత్వ గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.. గ్రామంలో పారిశుధ్యం , విధి లైటు లుసురక్షిత మంచినీటి సరఫరా, డ్రెయినేజీ తదితర అంశాలపై సభ లో అడిగి తెలుసుకున్నారు.. తీర ప్రాంతం కావడం వలన దోమల బెడద ఎక్కువగా ఉందని సభ దృష్టికి తీసుకురాగా వాకింగ్ చేయాలని సెక్రెటరీ గారికి సూచించారు.. ఈ సందర్భంగా 15 అంశాలపై తీర్మానం చేశారు.. పంచాయతీ సెక్రెటరీ ఎం శివలీల గ్రామంలోని నివాశ స్థలాల త్వరిత గతిన చేయుటకు ఆన్లైన్ చేయుటకు కావాల్సిన సంబంధిత పత్రాలను పంచాయతీ కార్యాలయానికి వచ్చి ఇవ్వాలని తెలిపారు. వేసవిలో వసుగ్రాసాలు కోరత లేకుండా అందుబాటులో ఉంచుతామని తెలియజేశారు.. ప్రకృతి వ్యవసాయ శాఖ మండల కోఆర్డినేటర్ శివకుమారి మాట్లాడుతూ అందరూ భూసార పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరడం జరిగింది దీని వల్ల ప్రయోజనం భూమికి కావలసిన పోషకాలు తెలుసుకోవచ్చని తెలియజేశారు.. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి జన్మదినం సందర్భంగా ఉచిత దంత వైద్య శిబిరం

నెల్లూరు రూరల్ పెన్ పవర్, ఏప్రిల్ 16, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు నగరంలో నెల్లూరు అభివృద్ధి ప్రదాత, సేవా తత్పరుడు, ప్రియతమ నేత నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈనెల 19న జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో షైన్ డెంటల్ హాస్పిటల్ , పొగతోట ఎంయివారి సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరం జరుగును నెల్లూరు నగరంలోని జెండా వీధి లోని ఈనెల 19న ఉదయం 9 గంటల నుండి పి ఎన్ ఎం స్కూల్ నందు ఉదయం 9 గంటల నుంచి ఈ దంత వైద్య శిబిరంలో ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా నెల్లూరు జిల్లా టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు

# టీడీపీలో మూడోతరం

**విజయవాడ, ఏప్రిల్ 16, పెన్ పవర్:**
తెలుగుదేశం పార్టీ లో నారా లోకేష్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ గా పట్టాభిషేకం చేయడం కేవలం ఒక పదవి మార్పు మాత్రమే కాదు, అది పార్టీ చరిత్రలో మరో తరానికి పార్టీ బాధ్యతలు అప్పగించే ఘట్టంగా కనిపిస్తోంది. 44 ఏళ్ల పార్టీ చరిత్రలో తొలిసారిగా వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని సృష్టించి లోకేష్‌కు అప్పగించడం ద్వారా, చంద్రబాబు నాయుడు తన వారసుడికి పార్టీ పగ్గాలను అధికారికంగా బదిలీ చేసే దిశగా బలమైన అడుగు వేశారు. 75 ఏళ్ల వయసులో ఉన్న చంద్రబాబు, పాలనపై దృష్టి సారిస్తూనే పార్టీ సంస్థాగత బాధ్యతలను లోకేష్‌కు అప్పగించడం ఒక వ్యూహాత్మక ప్రయత్నంఈ సంస్థగత మార్పుల్లో లోకేష్ ముద్ర స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా యువతకు, అట్టడుగు స్థాయి నేతలకు పెద్దపీట వేస్తూ రూపొందించిన కొత్త కమిటీలు పార్టీలో నూతనోత్సాహాన్ని నింపుతున్నాయి. కేవలం వారసత్వ రాజకీయాలకే పరిమితం కాకుండా, యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల్లో సంపాదించుకున్న గుర్తింపు, ప్రస్తుతం ఐటీ మంత్రిగా చేస్తున్న అభివృద్ధి పనులు లోకేష్‌ను పార్టీలో తిరుగులేని నాయకుడిగా నిలబెట్టాయి. క్షేత్రస్థాయి కార్యకర్తలే నాయకులు అనే నినాదాన్ని నిజం చేస్తూ సామాన్య నేతలను కూడా పొలిట్‌బ్యూరోలోకి తీసుకోవడం లోకేష్ శైలికి నిదర్శనం.లోకేష్‌కు అత్యంత సన్నిహితులైన రాజేష్ కిలారు వంటి వారికి జాతీయ ప్రధాన కార్యదర్శులుగా కీలక బాధ్యతలు అప్పగించారు. లోకేష్ టీమ్ ఇప్పుడు పార్టీ యంత్రాంగాన్ని పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకున్నట్లు కనిపిస్తోంది. పాత తరం అనుభవాన్ని గౌరవిస్తూనే, తనకంటూ ఒక బలమైన కోర్ టీమ్ ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవడానికి లోకేష్ సిద్ధమవుతున్నారు. ఇది పార్టీలో అంతర్గతంగా ఎటువంటి విబేధాలు రాకుండా సాఫీగా సాగుతున్న నాయకత్వ మార్పు. సామాజిక సమీకరణాల పరంగా కూడా ఈ మార్పులు అత్యంత వ్యూహాత్మకంగా ఉన్నాయి. 185 మందితో కూడిన రాష్ట్ర కమిటీలో 122 మంది వెనుకబడిన వర్గాలకు చెందిన వారికే ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా, టీడీపీ తన పాత సామాజిక పునాదులను మరింత పటిష్టం చేసుకుంటోంది. 40 శాతం బీసీలకు చోటు కల్పించడం ద్వారా బీసీల పార్టీ అనే ముద్రను తిరిగి చాటుకుంది. అలాగే మహిళా రిజర్వేషన్లకు అనుగుణంగా 50 మంది మహిళలకు కమిటీలో స్థానం కల్పించడం పార్టీ ఆధునిక దృక్పథాన్ని సూచిస్తోంది.ఈ మార్పులు 2029 ఎన్నికలే లక్ష్యంగా సాగుతున్నట్లు స్పష్టమవుతోంది.

చంద్రబాబు మార్గదర్శకత్వంలో లోకేష్ ఇప్పుడు పార్టీకి ముఖ్య సేనాపతి గా మారారు. కేడర్ సంక్షేమం, డిజిటల్ నెట్‌వర్కింగ్, క్షేత్రస్థాయి బలోపేతంపై లోకేష్ చూపిస్తున్న ఆసక్తి టీడీపీని రాబోయే దశాబ్ద కాలం పాటు నడిపించేలా చేస్తోంది. ఈ పుత్రోదయం పార్టీకి కొత్త వెలుగునిస్తుందా లేదా అన్నది లోకేష్ భవిష్యత్తు వ్యూహాలపై ఆధారపడి ఉంటుంది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# స్టీల్, సిమెంట్, కంకర లేకుండా ఇళ్లు

**విజయవాడ, ఏప్రిల్ 16, పెన్ పవర్: )**ఇల్లు నిర్మించాలంటే స్టీల్, సిమెంట్, కంకర, ఇసుక వంటివి అవసరం. కానీ ఇవేవీ లేకుండానే పాతకాలం నాటి పద్ధతులలో ఇల్లు నిర్మించారు ఆర్కిటెక్ట్ కరుణాకర్ రెడ్డి. మూడున్నర వ్యవధిలోనే పాత పద్ధతిలో మోడ్రన్ ఎకో ఫ్రెండ్లీ ఇల్లు నిర్మించారు. ఈ విధానంలో సహజ వనరుల వినియోగం 70 శాతం తగ్గుతుందని చెప్తున్నారు. ఇల్లు కట్టే స్థలంలోని మట్టిని ఉపయోగించి, ఇలాంటి పర్యావరణహిత ఇల్లు కట్టినట్లు తెలిపారు.ఇల్లు కట్టి చూడు.. పెళ్లి చేసి చూడు అనేది పెద్దల సామెత. ఇళ్లు కట్టాలన్నా, పెళ్లి చేయాలన్నా బోలెడు తతంగం ఉంటుందనేది దాని ఉద్దేశం. పెళ్లి సంగతి పక్కనబెడితే.. ఇల్లు కట్టాలంటే మాత్రం చాలా కావాల్సి ఉంటుంది. మనం కోరుకున్న రీతిలో, మనకు నచ్చిన విధంగా, పర్యావరణహితంగా ఇల్లు కట్టడమంటే చిన్నపాటి యజ్ఞం చేసినట్టే. ఇక ఇల్లు కట్టాలంటే ఇసుక, సిమెంట్, కంకర, స్టీల్ వంటి నిర్మాణ సామాగ్రి, వాటికి అయ్యే ఖర్చు తడిసి మోపెడు అవుతుంటుంది. అయితే ఇవేవీ లేకుండానే పాతకాలం నాటి పద్ధతులు ఉపయోగించి అధునాతనమైన , అందమైన పర్యావరణహిత ఇల్లు కట్టొచ్చని చెప్తున్నారు కరుణాకర్ రెడ్డి అనే ఆర్కిటెక్ట్. ఈ విధానంలో ఆయన ఇల్లు నిర్మించారు.స్కాట్లాండ్‌లో తన చదువు పూర్తి చేసిన కరుణాకర్ రెడ్డి.. పర్యావరణ అనుకూల ఇళ్లను నిర్మించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు. సంప్రదాయ పద్ధతిలో.. కంకర, సిమెంట్, స్టీల్, ఇసుక వంటివి ఏవీ అవసరం లేకుండానే అందమైన పర్యావరణహిత ఇళ్లను నిర్మించవచ్చని నిరూపిస్తున్నారు. ఇల్లు కట్టే స్థలంలోని మట్టికి డంగు కలిపి.. ఈ ఎకో ఫ్రెండ్లీ ఇల్లు నిర్మించారు కరుణాకర్ రెడ్డి. మరోవైపు పాతకాలంలో భవనాలు ఎలా నిర్మించేవారో అలాంటి విధానాన్ని ప్రస్తుత తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఇలా సంప్రదాయ పద్ధతిలో ఎకో ఫ్రెండ్లీ ఇళ్లు నిర్మిస్తున్నట్లు కరుణాకర్ రెడ్డి చెప్తున్నారు.సాధారణంగా ఇళ్లు కట్టే విధానంలో ప్లాస్టింగ్ చేస్తుంటారని.. దీని వలన వేడి ఉత్పత్తి కావటమే కాకుండా, కార్బన్ డై యాక్సైడ్ విడుదల అవుతుందని ఈయన చెప్తున్నారు. అలాగే ఇసుక, ఇటుక, కంకర వంటివి కావాల్సి వస్తుందని.. దీంతో వనరులు తగ్గిపోతున్నాయన్నారు. ఇలాంటివి పెద్దగా అవసరం లేకుండానే మనకు ఉన్న స్థలంలోని మట్టిని ఉపయోగించి, మన చుట్టూ ఉన్న వాటితోనే ఇల్లు కట్టినట్లు చెప్తున్నారు. పాతకాలం నాటి విధానాన్ని రీడిజైన్ చేసి మూడున్నర నెలలో ఇల్లు కట్టినట్లు తెలిపారు.మరోవైపు ఈ విధానంలో ఇల్లు కట్టాలంటే ముందుగా ఇల్లు కట్టే స్థలంలోని మట్టిని, నేల స్వభావాన్ని పరీక్షిస్తారు. ఆ తర్వాత ఆ ఇంటిని రాయితో కట్టాలా లేక పూర్తిగా మట్టిగోడలు సరిపోతాయా అనేది నిర్ణయిస్తారు. ఇంటిని కట్టే స్థలంలోని నేల స్వభావాన్ని అనుసరించి, రాతితో కట్టాలా, పూర్తిగా మట్టిగోడలు నిర్మించాలా, ఎంత ఎత్తులో గోడలు కట్టాలనే విషయాలను డిజైన్ చేసుకుంటామని కరుణాకర్ రెడ్డి చెప్తున్నారు. ఇంటి రూఫ్ నిర్మాణం విషయానికి వస్తే పాతకాలంలో మాదిరిగా దూలాలను ఏర్పాటు చేసి.. దానిపై డంగుతో కలిసి స్లాబ్ వేస్తామంటున్నారు. ఈ విధానంలో ఇల్లు కట్టడం ద్వారా సహజ వనరుల వినియోగాన్ని 70 శాతం వరకూ తగ్గించవచ్చంటున్నారు.ఈ విధానంలో సిమెంట్, ఇనుము బదులుగా సున్నం, మట్టి, కలప వంటి ప్రకృతి సిద్ధమైన పదార్థాలను ఉపయోగిస్తారు. దీంతో ఈ ఇల్లు వేసవిలో చల్లగా, శీతాకాలంలో వెచ్చగా ఉంటాయని.. మట్టి గోడలు సహజసిద్ధంగా వెంటిలేషన్ అందిస్తాయని అంటున్నారు.

# గిరిజన నియోజకవర్గాలపై దృష్టి

**కాకినాడ, ఏప్రిల్ 16, ( పెన్ పవర్:** ప్రతి రాజకీయ పార్టీ వ్యూహకర్తలను నియమించుకుంటోంది. కానీ జనసేనకు ఇంతవరకు వ్యూహకర్తలు లేరు. అయితే తాజాగా పార్టీ ఆ ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. జనసేన తరఫున ఓ బృందం ఉత్తరాంధ్రలో సర్వే చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాల్లో ఈ బృందం పర్యటించి వివరాలు సేకరిస్తోంది. అయితే ఈ సర్వే బృందం ఐపాక్ అని ప్రచారం నడుస్తోంది. ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఐప్యాక్ సేవలందిస్తోంది. ప్రస్తుతం జనసేన తరుపున సేవలందిస్తున్న వారు పక్క రాష్ట్రాలకు చెందిన వారుగా తెలుస్తోంది. ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాల్లో జనసేన పరిస్థితి ఏంటి? అక్కడ ఏ పార్టీకి బలం ఉంది? జనసేన గ్రాఫ్ పెరిగిందా? అన్న వివరాలను ఆ సర్వే బృందం తెలుసుకుంటున్నట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా విశాఖ జిల్లాలో జనసేన తరఫున ఈ సర్వే జరుగుతున్నట్లు తెలుస్తోంది.ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రూటు మార్చారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలతో పాటు గిరిజన ప్రాంతాలపై ఫోకస్ పెట్టారు. గిరిజన ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టారు. అయితే మొదట్లో అంతా అంచనా వేయలేకపోయారు కానీ.. పక్కా రాజకీయ వ్యూహంతోనే పవన్ కళ్యాణ్ ఎస్టీ రిజర్వుడ్ నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టినట్లు అర్థమవుతుంది. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచేవారు గిరిజనులు. ఆ తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు టర్న్ అయ్యారు. అయితే ఆ ఓటు బ్యాంకు తెలుగుదేశం ఎంత ప్రయత్నించినా వర్కౌట్ కాదు. అందుకే ఆ బాధ్యతలను పవన్ కళ్యాణ్ తీసుకున్నట్టు కనిపించారు. అందుకే తరచూ గిరిజన ప్రాంతాల్లో పర్యటించి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టారు. కొండ శిఖర గ్రామాలకు సైతం రహదారులు నిర్మించారు. వారికి ప్రత్యేకంగా సొంత నిధులతో చాలా రకాల వసతులు కూడా సమకూర్చారు. అటు గిరిజనులు కూడా పవన్ కళ్యాణ్ విషయంలో ప్రత్యేక ప్రేమ చూపుతూ వచ్చారు.ఏపీలో ఆరు ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఒక పార్లమెంట్ స్థానం ఎస్టిలకు రిజర్వు అయింది. పునర్విభజనతో ఎస్టీ రిజర్వుడ్ నియోజకవర్గాలు పెరగనున్నాయి. మరోవైపు వచ్చే ఎన్నికల్లో సీట్లు ఎక్కువగా తీసుకోవాలని జనసేన భావిస్తోంది. తెలుగుదేశం పార్టీకి ఎస్టీ రిజర్వుడ్ నియోజకవర్గాలపై పెద్దగా అంచనాలు లేవు. అందుకే అక్కడ పవన్ కళ్యాణ్ ను ప్రయోగిస్తున్నట్లు అర్థమవుతోంది. ఆయన సైతం తన వద్ద ఉన్న అటవీశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలతో గణనీయంగా అభివృద్ధి చేసి చూపిస్తున్నారు.. గిరిజనులతో మమేకం అవుతున్నారు. అందుకే అక్కడ జనసేన గ్రాఫ్ ఎలా ఉందో తెలుసుకునేందుకు సర్వే సంస్థలను రంగంలోకి దించినట్లు తెలుస్తోంది. అయితే అవసరం అనుకుంటే ఐ ప్యాక్ టీమును పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జనసేన భావిస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. అయితే గతంలో వైసిపికి పనిచేసిన వారు కాకుండా కొత్తవారిని నియమించుకునే అవకాశం కనిపిస్తోంది

# తండ్రి చాటు నుంచి.. తండ్రిని దాటేసే స్థాయికి నారా లోకేష్...

## ఒక్కో మెట్టు ఎక్కుతూ.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాకా...

**విజయవాడ, ఏప్రిల్ 16 పెన్ పవర్:**
చంద్రబాబు కుమారుడు నారా లోకేష్‌కి వారసత్వమే మొదటి సవాల్ అంటే ఆశ్చర్యం కలగొచ్చు. కానీ చంద్రబాబు కుమారుడు టీడీపీ భవిష్యత్ నేతగా ఎదగాలంటే లోకేష్ ప్రతీ అడుగులో విమర్శలు, పోలికల పరీక్షలు నెగ్గాల్సొచ్చింది. రాజకీయ ఆసక్తి ఉన్న యువకుడిగా ఆయన అర్హతలు వాటిముందు తూగలేక పోయాయి. కార్యకర్తల సంక్షేమం మొదటి భాద్యతగా పార్టీలో అడుగుపెట్టి ఒక్కో మెట్టు ఎక్కుతూ ఇప్పుడు పార్టీకి భవిష్యత్ నేతగా ఎదగటం ఆషామాషీ కాదు. 2013లో రాజకీయాల్లోకి అడుగుపెట్టినప్పుడు ఆయనపై 'వారసుడు' అనే ముద్ర బలంగా పడింది. ప్రతిపక్షాల నుంచి ఎదురైన వ్యక్తిగత విమర్శలు, సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఆయన్ని మానసికంగా దెబ్బతీయాలని చూశాయి. ముఖ్యంగా ఆయన ప్రసంగ శైలి, తెలుగు ఉచ్చారణ మొదలు ను లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థులు చేసిన విమర్శలు అప్పట్లో చర్చనీయాంశమయ్యాయి. కానీ, ఒకరకంగా ఆ విమర్శలే ఆయనను రాటుదేల్చాయి. లోకేష్ తన లోపాలను సరిదిద్దుకుంటూ, మౌనంగా తన పని తాను చేసుకుంటూ పోయారు.చంద్రబాబు నాయుడు పాలనపై దృష్టి పెట్టిన సమయంలో, పార్టీ క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని సమన్వయం చేసే బాధ్యతను లోకేష్ భుజాన వేసుకున్నారు. 'కార్యకర్తల సంక్షేమ నిధి' ద్వారా వేలాది మంది కార్యకర్తలకు అండగా నిలిచారు. ఇది ఆయనకు పార్టీ కేడర్‌లో బలమైన గుర్తింపును తెచ్చిపెట్టింది. నాయకత్వం అంటే కేవలం ఆదేశాలు ఇవ్వడం కాదు, క్లిష్ట సమయాల్లో కార్యకర్త వెనుక నిలబడటమేనని ఆయన నిరూపించారు.2019 ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసి ఓడిపోవడం లోకేష్ రాజకీయ జీవితంలో ఒక పెద్ద కుదుపు. కానీ, ఆ ఓటమి ఆయన్ని నిరుత్సాహపరచలేదు. ఆవిర్భావం నుంచీ పార్టీ ఒక్కసారి కూడా గెలుచుకోని స్థానాన్ని ఎంచుకోవడమే పెద్ద సవాలు. అన్నీ వడ్డించిన విస్తరిలో భుజించడం ఆయనకు తేలికే.. కానీ తన ప్రయత్నమే కార్యకర్తలకు స్పూర్తిగా నిలవాలనే యత్నమే ఆయన పట్టుదలకు నిర్దర్శనం. అందుకే గెలిచిన ప్రత్యర్థి కంటే ఎక్కువగా నియోజకవర్గంలో గడిపారు. ఓడినా అక్కడే ఉండి ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడం ఆయన పట్టుదలకు నిదర్శనం. ఈ పట్టుదలే 2024లో అదే మంగళగిరి నుంచి రికార్డు మెజారిటీతో విజయం సాధించారు.నందమూరి, నారా వారసుడిగా లోకేష్ కు గుర్తింపు ఉన్నా.. యువ గళం పాదయాత్ర ఆయన్ను నాయకుడిగా మార్చింది. 4,000 కిలోమీటర్లకుపైగా సాగిన ఈ సుదీర్ఘ యాత్రలో అన్ని వర్గాల వారితో మమేకమయ్యారు, కార్యకర్తల మనోభావాలు తెలుసుకున్నారు. మండుటెండల్లో సైతం సాగిన ఈ యాత్రలో ఆయన తన మాట తీరును, బాడీ లాంగ్వేజ్‌ను పూర్తిగా మెరుగు పరచుకున్నారు. సమస్యలను అర్థం చేసుకోవడంలో లోకేష్ చూపిన చొరవ, ప్రత్యర్థుల విమర్శలకు ఆయన ఇచ్చిన కౌంటర్లు పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ పాదయాత్ర ద్వారా లోకేష్ తనను తాను ఒక మాస్ లీడర్‌గా ఆవిష్కరించుకున్నారు.చంద్రబాబు నాయుడు అనుభవం ఒక ఎత్తయితే, లోకేష్ ఆధునికత మరో ఎత్తు. లోకేష్ తనకంటూ ఒక ప్రత్యేకమైన టీమ్‌ను నిర్మించుకున్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, నిమ్మకాయల విజయ్ లాంటి కొత్తతరం నాయకులను ప్రోత్సహిస్తూ పార్టీలో యువ రక్తాన్ని ఎక్కిస్తున్నారు. ఐటీ నిపుణులు, యువ మేధావులు, రాజకీయ



విశ్లేషకులతో కూడిన ఈ బృందం పార్టీ ప్రచార శైలిని మార్చేసింది. డిజిటల్ మీడియాను ఉపయోగించుకోవడంలో, డేటా విశ్లేషణ ద్వారా నియోజకవర్గాల పరిస్థితులను అంచనా వేయడంలో టెక్నాలజీని అందిపుచ్చుకున్నారు లోకేష్. జెన్ - జెడ్ తరానికి తగినట్టు సోషల్ మీడియా వ్యూహాలు రచించే టీం ను ఏర్పాటు చేసుకున్నారు. ఎన్టీయార్, చంద్రబాబు తరం నాయకుల వారసులను చేరదీస్తూ భవిష్యత్ నాయకులతో పార్టీని సిద్దం చేస్తున్నారు.గతంలో ఐటీ, పంచాయతీరాజ్ మంత్రిగా పనిచేసిన కాలంలోనే లోకేష్ తన పాలనలోనూ సమర్థత చాటుకున్నారు. గ్రామాల్లో ఎల్ఈడీ వీధి దీపాలు, సీసీ రోడ్ల నిర్మాణాలతో రికార్డు స్థాయి పనులుచేసారు. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ఆయన దృష్టి సారించారు. రోజువారీ ప్రభుత్వ సేవల్లో సరళత తీసుకురావడం ద్వారా పనిచేసే ప్రభుత్వం అని నమ్మకం కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. వాట్సాప్ సేవలు తీసుకురావడంలో జాతీయ స్థాయిలో ఏపీ ఆదర్శంగా నిలిచింది. దాంతోపాటు పెట్టుబడులు భారీగా ఆకర్శించాలనే తపన చూపుతున్నారు.

మర్రిచెట్టు నీడలో మరో చెట్టు ఎదగడం కష్టం. లోకేష్ తాత ఎన్టీఆర్ లాంటి ఆకర్షణ, చంద్రబాబు క్రమశిక్షణ,చాతుర్యం ముందు దిగదుడుపే. కానీ వారిని అందుకోవాలన్న ఆత్రంకన్నా తనదైన శైలిని ఏర్పరచుకోవాలనే పట్టుదల లోకేష్ లో కనిపిస్తుంది. చంద్రబాబు నాయుడు తర్వాత టీడీపీ భవిష్యత్తు ఏమిటన్న ప్రశ్నకు లోకేష్ తన పనితీరే సమాధానం అంటున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టడం కేవలం పదవి దక్కించుకోవడం కాదు లక్షలాది కార్యకర్తల ఆకాంక్షలను మోసే బాధ్యత.

# ఏడాదిలో 14 కోట్ల లడ్డూల విక్రయం

**తిరుమల ఏప్రిల్ 16, పెన్ పవర్:**
తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాల అమ్మకాలు రికార్డు స్థాయి లో పెరిగాయి. 2025-2026కు సంబంధించి 13,95,43,231 లడ్డూలను విక్రయించారు. 2025-2026 (ఏడాదిలో)లో అదనంగా 1.76 కోట్ల లడ్డూ ప్రసాదాలను విక్రయించారు. ఈ లడ్డూ విక్రయాల ద్వారా రూ.567 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది టీటీడీ ప్రస్తుతం రోజుకు 4 లక్షల వరకు లడ్డూలు తయారు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ వివరాలు ఇలా ఉన్నాయితిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు ప్రతి రోజూ వేలాదిమంది భక్తులు దర్శించుకుంటారు. స్వామివారి దర్శనం తర్వాత లడ్డూ ప్రసాదాలను తీసుకుంటారు. గత ఏడాది కాలంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాల విక్రయాలు భారీగా పెరిగాయి. 2025-2026 వార్షిక ఏడాదిలో రికార్డు స్థాయిలో లడ్డూ ప్రసాదాలు విక్రయించారు. 2025 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు మొత్తం 13,95,43,231 లడ్డూలను భక్తులకు విక్రయించారు. 2024-2025 విషయానికి వస్తే 12,18,53,535 లడ్డూలను అమ్మారు. 2024-2025తో పోలిస్తే.. 2025-2026 (ఏడాదిలో) అదనంగా 1.76 కోట్ల లడ్డూలను విక్రయించారు. ప్రస్తుతం టీటీడీ రోజుకు 4 లక్షల లడ్డూలను తయారు చేస్తోంది.. శ్రీవారిని దర్శించుకునే ప్రతి ఒక్క భక్తుడికి ఒక లడ్డూను ఉచితంగా ఇవ్వడంతో పాటు అదనంగా కావాలనుకునే వారికి రూ. 50కి ఒకటి చొప్పున లడ్డూ అందిస్తోంది. 2025-2026 వార్షిక ఏడాదిలో లడ్డూల విక్రయాల ద్వారా రూ. 567 కోట్లు వచ్చినట్లు తెలుస్తోంది.తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వార్షిక వసంతోత్సవాలు ఏప్రిల్ 30



నుంచి మే 02వ తేదీ వరకు భక్తి, వైభవాలతో ఘనంగా నిర్వహించనున్నారు. ఉత్సవాలకు ముందు ఏప్రిల్ 29న సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ కార్యక్రమం జరగనుంది. భక్తులు ఒక్కొక్కరు రూ.150/- చెల్లించి వసంతోత్సవ సేవలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందవచ్చు. ఉత్సవాల్లో భాగంగా మే 1వ తేదీ ఉదయం 9.30 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. మూడు రోజుల పాటు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించబడుతుంది. రాత్రి 7.30 నుంచి 8.30 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో అమ్మవారు విహరించి భక్తులకు దర్శనమిస్తూ కటాక్షిస్తారు.వసంతోత్సవాలను పురస్కరించుకుని ఏప్రిల్ 28వ తేదీన ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం విశేషంగా నిర్వహించనున్నారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి, ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమం చేపడతారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి మొదలైనవన్నీ పవిత్రజలంతో శుద్ధి చేయబడతాయి. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలతో కలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం ఉదయం 9 గంటల నుంచి భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారు. ఈ ఉత్సవాల నిర్వహణ కారణంగా ఏప్రిల్ 28 మరియు ఏప్రిల్ 30 నుంచి మే 02వ తేదీ వరకు కళ్యాణోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పద్మావతి అమ్మవారి కటాక్షాన్ని పొందాలని టీటీడీ కోరుతోంది.

# పంజాబ్ vs ముంబై మధ్య కీలక పోరు.. ఏ జట్టు గెలుస్తుందో తెలుసా!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో నేడు అసలైన మజా షురూ కానుంది! ఒకవైపు వరుస విజయాలతో 'అన్‌స్టాపబుల్'గా దూసుకెళ్తున్న పంజాబ్ కింగ్స్ , మరోవైపు తన సొంత గడ్డపై ఫామ్ కోసం వెతుకుతున్న ముంబై ఇండియన్స్ . ఈ రోజు రాత్రి ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనున్న ఈ మ్యాచ్ గత ఏడాది క్వాలిఫైయర్-- 2 పోరును గుర్తుకు తెస్తోంది.

**పిచ్ రిపోర్ట్:**

వాంఖడే పిచ్ ఎప్పుడూ బ్యాటర్లకు స్వర్గధామం.. ఈ సీజన్‌లో ఇక్కడ జరిగిన గత రెండు మ్యాచ్‌ల్లోనూ ఇరు జట్లు 220 పరుగుల మార్కును దాటాయి. గత మ్యాచ్‌లో ఇక్కడ 462 పరుగులు నమోదయ్యాయి. ఈ రోజు కూడా స్టేడియంలో బౌండరీల వర్షం కురిసే అవకాశం ఉంది. ఇక్కడ ఛేజింగ్ చేయడం సులభం కాబట్టి, టాస్ గెలిచిన జట్టు బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది.

**విజేత ఎవరంటే!:**

ప్రస్తుత ఫామ్ ప్రకారం పంజాబ్ కింగ్స్ గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని పంజాబ్ జట్టు ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. పంజాబ్ ప్రస్తుతం 3 విజయాలతో 3వ స్థానంలో ఉండగా, ముంబై కేవలం ఒక్క విజయంతో 9వ స్థానంలో ఉంది. ఈ రోజు పంజాబ్ గెలిస్తే పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకునే అవకాశం ఉంది.

**ముఖ్యమైన ఆటగాళ్లు:**

సూర్యకుమార్ యాదవ్: పంజాబ్‌పై సూర్యకు మంచి రికార్డు ఉంది. ఇప్పటివరకు వారిపై 606 పరుగులు చేశాడు (స్ట్రైక్ రేట్ 156.58). వాంఖడేలో అతని స్ట్రైక్ రేట్ 187.50గా ఉండటం విశేషం. నేటి మ్యాచ్‌లో అతను టాప్ స్కోరర్‌గా నిలిచే అవకాశం ఉంది.

శ్రేయస్ అయ్యర్: పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఈ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. 4 మ్యాచ్‌ల్లో 137 పరుగులు చేశాడు. బుమ్రా బౌలింగ్‌లో అయ్యర్‌కు మంచి రికార్డు ఉంది (కేవలం ఒకసారి మాత్రమే అవుట్ అయ్యాడు).

**తుది జట్ల అంచనా:**

ముంబై ఇండియన్స్: ర్యాన్ రికెల్టన్, క్వింటన్ డి కాక్ (వికెట్ కీపర్),ద

సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్, శార్దూల్ ఠాకూర్, దీపక్ చాహర్, జస్ప్రీత్ బుమ్రా.

**ఇంపాక్ట్ ప్లేయర్: అశ్వని కుమార్**

పంజాబ్ కింగ్స్: ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్), కూపర్ కానలీ, శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), నెహాల్ వధేరా, మార్కస్ స్టోయినిస్, శశాంక్ సింగ్, మార్కో జాన్సెన్, జేవియర్ బార్ట్లెట్, వైశాఖ్ విజయ్‌కుమార్, అర్ష్‌దీప్ సింగ్.

ఇంపాక్ట్ ప్లేయర్: యుజ్వేంద్ర చాహల్

# ఏకంగా స్టేడియంలోనే డ్యాన్స్ చేసిన రోహిత్ శర్మ..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో భాగంగా వాంఖడే స్టేడియంలో ఈరోజు పంజాబ్ కింగ్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్ మధ్య జరగనున్న కీలక మ్యాచ్ కి రంగం సిద్ధమైంది. ఇక మ్యాచుకి ముందు రోహిత్ శర్మకి సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వాంఖడే స్టేడియంలో బుధవారం జరిగిన ఫిట్‌నెస్ డ్రిల్ సమయంలో రోహిత్ సరదాగా డ్యాన్స్ చేస్తూ కనిపించడం నెటిజన్లను తెగ ఆకట్టుకుంటోంది.

**రోహిత్ గాయంపై ఉత్కంఠ:**

గత ఆదివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ)తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో రోహిత్ శర్మ హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో మైదానాన్ని వీడాల్సి వచ్చింది. ఇక మంగళవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌కు కూడా అతను దూరంగా ఉండటంతో, పంజాబ్‌తో జరిగే కీలక మ్యాచ్‌లో రోహిత్ ఆడతాడా లేదా అనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. కానీ తాజాగా వైరల్ అయిన వీడియోలో రోహిత్ శర్మ తన మోకాళ్లను ఛాతీ వరకు ఎత్తుతూ చేసే వ్యాయామం (ఖీఔఅవం ఐతీఱశ్రీశ్రీ) చేస్తూ, మధ్యలో ఫన్నీగా డ్యాన్స్ చేయడం కనిపించింది. ఇది చూసి అభిమానులు మురిసిపోతున్నప్పటికీ, మరో అంశం వారిని ఆందోళనకు గురి చేస్తోంది. ఇక డ్యాన్స్ చేస్తున్న ఆ వీడియోలో రోహిత్ తన తొడ భాగంలో బ్యాండేజ్ చుట్టుకుని ఉండటం స్పష్టంగా కనిపిస్తోంది.

**పంజాబ్ మ్యాచ్‌లో ఆడతాడా?:**

రోహిత్ శర్మ ప్రాక్టీస్‌లో హుషారుగా కనిపించినప్పటికీ, గాయం ఇంకా పూర్తిగా తగ్గలేదని ఆ బ్యాండేజ్ సూచిస్తోంది. ఒకవేళ ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్ రిస్క్ తీసుకోవద్దని భావిస్తే, రోహిత్ స్థానంలో డానిష్ మలేవార్ లేదా రాబిన్ మింజ్ ఓపెనర్లుగా వచ్చే అవకాశం ఉంది. టాస్ పడే వరకు హిట్ మ్యాన్ తుది జట్టులో ఉంటాడో లేదో వేచి చూడాల్సిందే.

# సన్ రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా ఇషాన్ కిషన్ ఔట్.. ఆ మ్యాచ్‌కి కెప్టెన్ సాబ్ ఎంట్రీ



**హైదరాబాద్ పెన్ పవర్:** సన్ రైజర్స్ హైదరాబాద్ టీంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో రెండో విజయం నమోదు చేసుకున్న ఆరెంజ్ ఆర్మీ ఈ నెల 18న ఉప్పల్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరగబోయే కీలక మ్యాచ్‌కు ముందు జట్టులో పలు మార్పులు చేసింది. జట్టులో కీలక ఆటగాడు గాయం కారణంగా దూరమయ్యాడు. ఆ స్థానంలో మరో బౌలర్ ఎంట్రీ ఇచ్చాడు. కాగా, ఇషాన్ కిషన్ సారథ్య బాధ్యతల నుంచి తప్పుకునే ఛాన్స్ ఉంది.

సన్ రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ గా కొనసాగుతున్న ఇషాన్ కిషన్ ఆ బాధ్యతల నుంచి తప్పుకొనే టైం వచ్చింది. ఇదే సమయంలో జట్టులోనూ మార్పులు జరిగే ఛాన్స్ ఉంది. ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ బ్రైడన్ కార్స్ గాయంతో ఈ సీజన్ మొత్తానికే దూరం కాగా, అతడి స్థానంలో యాజమాన్యం శ్రీలంక యువ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ దిల్షాన్ మధుశంకను రూ. 75 లక్షలకు తుది జట్టులోకి తీసుకుంది. మధుశంక స్వింగ్ బౌలింగ్ తో బ్యాటర్లను ముప్ప తిప్పులు పెట్టగలడు. కాగా, ఫిట్‌నెస్ సమస్యలతో ఫస్ట్ హాఫ్ మ్యాచ్‌లకు దూరమైన కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కూడా తిరిగి జట్టులోకి వస్తున్నట్లు తెలుస్తుంది. ఆస్ట్రేలియాలో ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేసుకుని, ఈ నెల 25వ తేదీన రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే మ్యాచ్‌కు అతడు అందుబాటులోకి వచ్చే ఛాన్స్ ఉంది. అన్ని జట్లకి మింగుడు పడని రాజస్థాన్ రాయల్స్ ను ఓడించిన సన్ రైజర్స్ హైదరాబాద్ కు తిరిగి కమిన్స్ కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. సన్ రైజర్స్ తదుపరి మ్యాచ్ సొంతగడ్డపై చెన్నై సూపర్ కింగ్స్? ను ఢీ కొట్టనుంది. వెన్నుగాయం కారణంగా కొన్ని రోజుల నుంచి కమిన్స్? ఆటకు దూరంగా ఉంటున్నాడు. సన్ రైజర్స్ ప్లే ఆఫ్స్ చేరాలంటే మిగిలిన 9 మ్యాచుల్లో కనీసం 7 మ్యాచులలో నెగ్గాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక కమిన్స్ కెప్టెన్ గా తిరిగి రావటం జట్టుకు అదనపు బలంగా మారబోతుంది.



పవర్‌ఫుల్ గ్లామ్ అప్పీల్‌తో రీగల్ లెహంగా లుక్‌లో నుస్రత్ భరుచ్చా స్టన్స్

# రానా దగ్గుపాటి : టాలీవుడ్ హీరోలు టీచర్లు అయితే ఏ సబ్జెక్ట్ చెబుతారో తెలుసా?



టాలీవుడ్ భల్లాలదేవ రానా దగ్గుబాటి అంటే కేవలం నటన మాత్రమే కాదు, తనదైన చమత్కారంతోనూ అందరినీ ఆకట్టుకుంటారు. గతం లో ఒక మూవీ ఫంక్షన్‌లో యాంకర్ సుమ అడిగిన ప్రశ్నలకు రానా అదిరిపోయే సమాధానాలు ఇచ్చారు. మన టాలీవుడ్ స్టార్ హీరోలు ఒకవేళ టీచర్లు అయితే ఏ సబ్జెక్టులు బోధిస్తారనే అంశంపై రానా చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ సరదా ముచ్చట్లు ఏంటో ఒకసారి చూద్దాం..

**రాజమౌళి - ఆల్ ఇన్ వన్ టీచర్:**

దర్శకధీరుడు రాజమౌళి గురించి రానా చెబుతూ.. ఆయన అన్ని సబ్జెక్టులు నేర్పించగల సమర్థుడని పేర్కొన్నారు. స్కూల్ అయిపోయాక సాయంత్రం వేళ మనం వెళ్లే 'స్పెషల్ ట్యూషన్ టీచర్' లాగా రాజమౌళి గారు ఉంటారని చమత్కరించారు. అంటే ఏ సందేహం వచ్చినా, ఏ విషయంలోనైనా క్లారిటీ ఇవ్వడంలో రాజమౌళి తర్వాతే ఎవరైనా అని రానా ఉద్దేశ్యం. సినిమా అనే స్కూల్‌లో ఆయన ఒక హెడ్ మాస్టర్ లాంటి వారని రానా మాటలను బట్టి అర్థమవుతోంది.

**చరణ్, ప్రభాస్‌ల స్పెషల్ క్లాసులు:**

ఇక రామ్ చరణ్ గురించి మాట్లాడుతూ.. చరణ్‌కు గుర్రపు స్వారీ అంటే ఎంతో ఇష్టమని, అందుకే ఆయన అందరికీ 'హార్స్ రైడింగ్' నేర్పిస్తే బాగుంటుందని రానా చెప్పారు. అలాగే గ్లోబల్ స్టార్ ప్రభాస్ గురించి చెబుతూ.. ఆయన బిహేవియరల్ అండ్ కల్చరల్ క్లాసులు తీసుకోవాలని సూచించారు. అందరితో ఎంతో మర్యాదగా, ప్రేమిస్తూ, హ్యాపీగా ఎలా ఉండాలో ప్రభాస్ కంటే బాగా ఎవరూ నేర్పించలేరని రానా కొనియాడారు. డార్లింగ్ వ్యక్తిత్వం అలాంటిది మరి.

**అనుష్క మంచితనం.. ఎన్టీఆర్ తెలుగు:**

అనుష్క శెట్టి గురించి రానా చెబుతూ ఒక ఆసక్తికరమైన ఉదాహరణ ఇచ్చారు. జపాన్‌లోని స్కూల్స్‌లో పిల్లలకు మనుషులతో ఎలా మాట్లాడాలి, ఇల్లు ఎలా శుభ్రంగా ఉంచుకోవాలి వంటి లైఫ్ స్కిల్స్ నేర్పిస్తారని, అలాంటి 'మంచితనం' నేర్పించడానికి అనుష్క సరైన వ్యక్తి అని చెప్పారు. ఇక జూనియర్ ఎన్టీఆర్ విషయానికి వస్తే, ఆయన 100% పక్కా 'తెలుగు టీచర్' అని రానా తేల్చేశారు. తారక్ మాట్లాడే స్వచ్ఛమైన తెలుగును వింటే ఎవరైనా సరే ఆయనకు ఈ సబ్జెక్ట్ ఇచ్చేయాల్సిందే. ఒక చిన్న రాపిడ్ ఫైర్ రౌండ్‌లో రానా చెప్పిన ఈ విషయాలు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రతి హీరో వ్యక్తిత్వానికి, వారికున్న ఇష్టాలకు అనుగుణంగా రానా సబ్జెక్టులను ఎంచుకున్న తీరు చూసి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. "రానా గారు పక్కాగా గెస్ చేశారు" అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ వర్షం కురుస్తోంది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, తన తోటి నటీనటుల గురించి రానాకు ఉన్న అవగాహన చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఈ వీడియో మీరు కూడా చూశారా? ముగింపుగా చెప్పాలంటే.. మన స్టార్ హీరోలు ఒకవేళ నిజంగా టీచర్లు అయితే ఆ స్కూల్స్ అన్నీ హౌస్ ఫుల్ అవ్వడం ఖాయం!



హెబ్బా పటేల్ సొగసైన బ్లాక్ లేస్ లుక్‌లో మెరిసింది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Nagendla venkateswarlu, Door no:7-1-107, station road, Narasaraopet, Palnadu District Andhrapradesh- 522601 Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2292, editorpenpower@gmail.com